నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
గురువారం | ఏప్రిల్ 03.2025 | www.navatelangana.com

సైబర్ నేరగాలతో అప్రమత్తంగా ఉండాలి

• ప్రజలకు పోలీసుల అవగాహన

నవతెలంగాణ- బాలానగర్

ఫోన్ టాపింగ్ బెట్టింగ్ సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అన్నారు. బుధవారం బాలానగర్ పోలీసులు మండల అభివృద్ధి కార్యాలయాల ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. మీ ఫోన్ నెంబర్ ఎవరికి ఇవ్వరాదని, లోన్ ఇస్తామని మాయ మాటలు చెప్పి మీ ఫోన్ ద్వారా మోసగాళ్లు డబ్బులు కాజేస్తారన్నారు. దీనికి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా మీ ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్, ఓటిపి నెంబర్ అడిగితే ఎవరికీ చెప్పరాదన్నారు. పిల్లలకు ఎక్కువగా ఫోన్లు ఇవ్వరాదని ఫోన్ ద్వారా అనేక నష్టాలు ఉన్నాయని వారు అన్నారు. ఈ అవగాహన సదస్సులో పలువురు హాజరయ్యారు.

మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి,సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలని పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతిడా.జి.ఎన్.శ్రీనివాస్ ను జిల్లా బీసీ.సమాజ్ నాయకులు కోరారు. బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో ఉపకుల పతిని కలిసిన బీసీ సమాజ్ జిల్లా నాయకులు బడుగు వర్గాలకు అక్షం˝జ్యోతిని ప్రసాదించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహి ంచాలని కోరారు.అలాగే విశ్వవిద్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రాన్ని ప్రారంభించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బి.సి.సమాజ్ అధ్య క్షులు ఎం.శ్రీనివాస్ సాగర్, జిల్లా మాజీ విద్యాశాఖాధికారి డా.ఎస్. విజయ్‌కుమార్, ఉమ్మడి జిల్లా బి.సి.ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా.భీంపల్లి శ్రీకాంత్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్, జిల్లా కుమ్మరి సంఘంఅధ్యక్షులు బుగ్గన్న, పాలమూరు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వి.భూమన్న, పాలమూరు విశ్వ విద్యాలయం నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్మోహన్ జి తదితరులు పాల్గొన్నారు.

3న పాదయాత్ర

నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి పథకాలు ప్రజలకు అందుతు న్నాయా లేదా తెలుసు కోవ టానికి గురువారం నుంచి ఈ నెల 15 వరకు బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్ అన్నారు. బాలానగర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం మండల పరిధిలోని హేమాచపూర్ గ్రామము నుండి ఈ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో పెర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు జీఎంఆర్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ పాదయాత్రకు బాలానగర్ మండల పరిధిలోని ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

• ఆర్టీసీ ఆర్ఎం సంతోష్ కుమార్



నవతెలంగాణ -మహబూబ్ నగర్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ పి.సంతోష్ కుమార్ అన్నారు.బుధవారం స్థానిక పారిశ్రామిక వాడలోని ఫోరం కార్యాలయంలో నిర్వహించిన ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రధానంగా విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ వహించి,డాక్టర్ ను పూర్తి అందుబాటులో ఉంచామన్నారు. వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసి,మందులు సరఫరాల కొరత లేకుండా చేశామన్నారు.విశ్రాంత ఉద్యోగుల బకాయిలను సంస్థ ఎండి కి నివేదికలు పంపి పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు.జీవితకాలపు ఉచిత ప్రయాణ బస్ పాస్ జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారిస్తా మన్నారు. విశ్రాంత ఉద్యోగుల ఏ సమస్య వచ్చిన మొదటి ప్రాధాన్యత నిచ్చి పరిష్క రిస్తానని హామీ ఇచ్చారు.అంతకు ముందు అధ్యక్షుడు రాజసింహుడు మాట్లాడుతూ సర్వీసులో ఉండి చనిపోయిన ఉద్యోగస్తుల వారసులకు వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని,2022 ఏప్రిల్ నుండి రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలు,2017 పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. సమావేశంలో జిబి పాల్,భగవంతు,శ్రీనివాస్ రెడ్డి,ఆర్. నారాయణ,సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతి రావు,కార్యదర్శి నాగభూషణం,లలితమ్మ,బుచ్చన్న,వెంకటయ్య పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ -హన్వాడ

మతోన్మాద ఆర్ ఎస్ ఎస్ బీజేపీ విధానాలపై సీపీఐ(ఎం) శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) పార్టీ గ్రామ కార్యదర్శి ఎం రాములు అన్నారు. బుధవారం మండల పరిధిని తిరుమలగిరి గ్రామంలో సిపిఐ ఎం 24వ జాతీయ మహాసభల ప్రారంభం సందర్భంగా జెండాను ఎగురావేశారు. ఈ సందర్భంగా అయ న మాట్లాడుతూ సీపీఐ(ఎం)జాతీయ మహాసభ లు తమిళనాడు రాష్టం లో మధురై పట్టణంలో ఈ నెల 2నుండి 6వరకు జరుగనున్నా యన్నారు. కార్యక్రమం లో సీపీఐ(ఎం) నాయకులు వెంకటయ్య, తిరుమల్‌రెడ్డి, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు

మొక్కల సంరక్షణకు నిరంతరం నీటిని అందించాలి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేట మండల పరిధిలోని దయాపంతులపల్లి, నవాబుపేట,గురుకుంట దరిపల్లి,అమ్మాపూర్ గ్రామాలలో మొక్కల సంరక్షణ కోసం ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతి రోజూ నిరంతరం నీటిని అందించాలి అని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని దయాపంతులపల్లి,నవాబుపేట,గురుకుంట దరిపల్లి,అమ్మాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వననర్సరీలను ఏపీఓ జ్యోతి కలిసి పరిశీలించారు.దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశం పెట్టిన యువ వికాసం రుణాల దరఖాస్తులు చేసుకున్నలబ్దిదారుల పత్రాలను పరిశీలించి స్వీకరించామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు జంగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మారని 'దిశ '

• పునరావృతం అవుతున్న అమానవీయ ఘటనలు
• దేవాలయాల దగ్గర బద్రత కరువు
• పోలీసుల వైఫల్యం వల్ల ఘోరం
• దుండగులను కఠినంగా శిక్షించాలి : మహిళా సంఘాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

2019లో అత్యాచారం కావించబడ్డ మహిళది, దోషులు నారాయణపేట జిల్లాకు చెందిన వారే. అత్యాచారం అనంతరం ఆమెను హత్య చేసి పెట్రోల్ పోసి కాల్చిన ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. సరిగ్గా అటువంటి ఘటనే నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కోండపెట దేవాలయం దగ్గర చోటు చేసుకున్నది. తోడు వచ్చిన వ్యక్తిని చెట్టుకు కట్టేసి అతని కళ్లముందే ఏడుగురు కామందులు మహిళపై అత్యాచారం చేశారు. రాత్రి 10 నుండి ఉదయం 4 గంటల వరకు ఆమేను అనేక రకాలుగా చిత్రహింసలు పెట్టారు.దాహం అని ఏడ్చితే... నోట్లో మూత్రం పోసి పైశాచికా నందం పొందారు. స్త్రీలపై దాడులు నివారిం చడానికి ఎన్ని చట్టాలు వచ్చినా ఎంత పటిష్టమైన చర్యలు తీసుకున్నా ఘోరాలు ఆగడం లేదు. నియంత్రణ చేయాల్సిన పోలీసులు ఉదాసీన వైఖరి వల్లనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నా యనే విమర్శ లోస్తున్నాయి. సీసీ కెమెరాలు, పోలీసు బందోస్తు వంటివి లేక పోవడం వల్లనే దుర్మార్గులు రెచ్చి పోతున్నారని పలువురు మండిపడ్డారు.

మహిళలపై హత్యలు అమానవీయ ఘటనల విషయంలో పాలమూరు దశ దిశ మారడం లేదు.దేశాన్ని కుదిపేసిన ఘటన దిశ కేసును ఈ జిల్లా ప్రజలు మరవక ముందే ఊరుకొండ ఆంజనేయుడి సాక్షిగా 8 మంది యువకులు తాగిన మైకంలో పైశాచికంగా అత్యాచార ఘటనలకు పాల్పడటం సభ్య సమాజం తలదించుకునేలా చేసింది.పవిత్ర స్థలాలనే లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న ఘటనలను పోలీసులు నివారించకపోవడం దేవాలయాల దగ్గర గట్టి నిఘాలేక పోవడం వల్లనే ఈలాంటి ఘటనలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. బాధితురాలికి పూర్తిస్థాయిలో వైద్యం అందించి నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు.

పోలీసులది ప్రేక్షక పాత్ర



మహిళలపై దాడులు జరుగుతుంటే నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు. చట్టాలు బలవంతులకు చుట్టాలుగా మారు తున్నాయి. వాటిని అమలు చేసే యంత్రాంగా ఉండటం లేదు. ముఖ్యంగా దేవాలయాలు, మహి ళలు అధికంగా ప్రదేశాలలో గస్తీ పెంచాలి. సీసీ కెమెరాలతో పోలీసు ఔట్‌పోస్టు ఏర్పాటు చేయాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి.

పద్మ,
ఐద్వా జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

దోషులను కఠినంగా శిక్షించాలి



మహిళలపై జరుగుతున్న అత్యాచరా హత్యలను నివారిం చడంలో పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారు. ఊరుకొండ మండల పరిధిలోని ఆంజనేయ దేవాలయం దగ్గర జరిగిన ఘోరం సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. సంఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి.

కందికొండ గీత,
ఐద్వా జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

5న బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

..జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ఏప్రిల్ 5న నిర్వహించనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న నిర్వహించనున్న డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమావేశమై చర్చించారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మరింత ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఆయా సంఘాల నాయకులు, ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సమావేశానికి హాజరైన పలువురు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణతోపాటు, ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ ఇతర సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.జిల్లా పరిషద్ సీఈవో వెంకట్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతి నిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ప్రజల సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వం చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వీరన్న పేట, కిసాన్ నగర్, చౌకధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో గత ప్రభుత్వం పేదలకు నిత్యవసర సరుకులు కూడా సక్రమంగా పంపిణీ చేయలేదని, చౌక ధర దుకాణాల్లో అన్ని సరుకులు పంపిణీ ఎత్తివేసి కేవలం దొడ్డు బియ్యానికి మాత్రమే పంపిణీ చేశారని ఆయన విమర్శించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఎవ్వరికీ కూడా ఇవ్వకుండా మోసం చేసిందని మండి పడ్డారు.ప్రజా ప్రభుత్వం మరికొన్ని సరుకులు పేదలకు అందించేలా ప్రయత్నిస్తోందన్నారు. ఈ సంవ త్సరం మొత్తం 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉందన్నారు.25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అడిషనల్ కలెక్టర్ శ్రీ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అంజయ్య, పద్మ నాయకులు రఘు, నక్క శ్రీనివాస్, పార్వతి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



మిడ్జిల్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద ప్రజలకు ఉచితంగా సన్నబయ్యం పంపిణీ చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంత పాటు వాడ్యాల్, కొత్తూర్, బోయిన్పల్లి, మున్నా నూర్, తదితర గ్రామాలలో తహసీల్దార్ యూపీ రాజుతో కలిసి సన్నబియా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ మండల నాయకులు గౌస్, సాయిలు, మల్లికార్జున రెడ్డి, జంగయ్య, వెంకటేష్ గౌడ్, విజయ్ కుమార్, బసవరాజు, బిర్లా మల్లయ్య, బీరయ్య సాంబశివుడు, డీలర్లు , జంగయ్య, జగదీష్, సత్యం గుప్తా, ఆయా గ్రామాల డీలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పేర్క కృష్ణయ్య మానుక శ్రీశైలం, మంచాల శ్రీశైలం లు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దొడ్డు బియ్యం పంపిణీ చేశారు.సన్న బియ్యం



పంపిణీ చేయడం తో లబ్ధిదారులందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి అన్నారు. బుధవారం నవాబుపేట మండల పరిధిలోని కారుకొండ, యన్మంగండ్ల ,నవాబు పేట ,కామారం, పోమాల చౌడూర్ ,లింగంపల్లి, రేకుల చౌడాపూర్ గ్రామాలల్లో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం మండల కాంగ్రెస్ నాయకులు నవాజ్ రెడ్డి వెంకటేష్ గౌడ్ కోట్ల రాజేష్ కొల్లి నర్సింహులు హమీద్ మహేక్ చిర్ప సత్యం రమేష్ గౌడ్ నర్సింహులు భూపాల్ రెడ్డి రవిందర్ రెడ్డి శంకర్ నాయక్ రాములు బంక వెంకటయ్య రాజశేఖర్ యువత అధ్యక్షుడు నీలకంఠ చౌడూర్ శ్రీనివాస్ గోపాల్ నర్సింలు లింగంపల్లి జి నర్సింలు నవీన్ ,దుబాయ్ రాము జింకల శేఖర్ రామకృష్ణ ,సురేష్ , వెంకటేష్ బాబు పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజేపీ కుట్ర

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఎఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణం లోని 11,25 వ వార్డు లో నిర్వహించిన జై బాపు , జై భీం, జై సంవిధాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మైనారిటీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని, అందులో భాగంగానే రాజ్యాంగం మార్చాలనే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ మార్చితే మైనారిటీలు హక్కులను కోల్పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలందరినీ చైతన్య పరుస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామానికి , ప్రతి వీధికి ప్రతి ఇంటికి వెళ్ళి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామని ఆయన చెప్పారు . కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ కుట్రను తిప్పికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ పి వెంకటేష్ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, గంజి ఆంజనేయులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఫయాజ్, అజ్మత్ అలి, అవేజ్, సల్మాన్, సంగీత శంకర్, జహీర్ అక్తర్, రాములు యాదవ్, అర్షద్ అలి, ఏర్పుల నాగరాజు, ఎలంగారి భరత్, రమేష్, నరేష్, కిషన్ నాయక్, అక్బర్, కృష్ణయ్య చర్ల శ్రీనివాసులు, కంచిమి లక్ష్మణ్, గులాం జహీర్, చిన్న రాజు, లీడర్ రఘు, రమేష్ బాబు, అబ్దుల్ అజీజ్, హకీం, అశ్వాక్, రాఘవ, శ్యాం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అనుమతులు రద్దు చేయాలి

• మిడ్జిల్ , ఊరుకొండ మండలాలకు ఇసుక అనుమతులివ్వాలి
• అఖిలపక్ష నాయకులు తహసీల్దార్ కు వినతిపత్రం



నవ తెలంగాణ మిడ్జిల్

ఉమ్మడి మిడ్జిల్ ,ఊరుకొండ మండలాలకు ఇసుక లేక చాలా గ్రామాల్లో పేద ప్రజలు ఇండ్లు నిర్మించుకోవడంలేదని మిడ్జిల్ మండల పరిధిలోని దుందిబి వాగు నుండి ఉమ్మడి మండలానికి ఇసుక అనుమతులు ఇచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని అయ్యవారిపల్లి నుండి ఇసుకను ఇతర జిల్లాలకు అనుమతులిచ్చి తరలించడంతో మిడ్జిల్ మండల పేద పేదలకు ఇసుక లేక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు ఇసుక అనుమతులు రద్దు చేయాలని తాసిల్దార్ యూపీ రాజుకు వినతిపత్రాన్ని అందజేశారు.గత కొన్ని రోజులుగా అయ్యవారిపల్లి లో సీజ్ చేసిన ఇసుకను పర్మిషన్ల పేరుతో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న టిప్పర్లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మిడ్జిల్ మండలం లోని అయ్యవారిపల్లి, కొత్తపల్లి దుందుభి నది నుంచి ఇసుకను వేరే ప్రాంతాలకు తరలించవద్దని అవసరమైతే ఉమ్మడి మిడ్జిల్ మండలం అభివృద్ధి పనులకు,రైతుల అవసరాల నిమిత్తం ఇసుకను ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక అవసరాల కోసం ప్రభుత్వ పనుల కోసం ఇసుక అనుమతులు ఇవ్వాలని తాసిల్దార్ కు చెప్పారు. అవసరమైతే స్థానిక అవసరాల కోసమే మండలంలోని దుందిబి వాగు నుండి స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడుతానని చెప్పారు. మండలంలోని అఖిలపక్ష ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ పనులకు ఇసుక ఉచితంగా అనుమతులు ఇచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అధికార పార్టీ నాయకులు పర్మిషన్ ల పేరుతో ఇతర ప్రాంతాలకు తరలించాలని చుస్తే మిడ్జిల్ మండలంలో పెద్ద ఎత్తున దుందుబి వాగు పరిసరా గ్రామాల రైతులతో ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెవిని పాండు, మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షుడు జంగిరెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, టిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్, మండల యూత్ అధ్యక్షులు బంగారు బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు జగన్ గౌడ్,మాజీ వార్డు మెంబర్ గోపాల్ ముదిరాజ్ నాయకులు బరిగెల రవీంద్ర,బరిగెలసురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత సర్వాయి పాపన్న గౌడ్: ఎమ్మెల్యే



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

స్ఫూర్తి ప్రదాత సర్వాయి పాపన్న గౌడ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతిని పురస్కరించుకుని పట్టణం లోని పద్మావతి కాలనీ లోని గ్రీన్ ఫీల్డ్ లో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్యుడు కూడా సంకల్పం ఉంటే చక్రవర్తి కావచ్చు అని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగల్ చక్రవర్తులను ఎదిరించి రుజువు చేశారని ఆయన గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.ఈకార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఆర్ ఇందిర పాల్గొన్నారు.

గండీడ్ : బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని వెన్నచెడ్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న సంఘం అధ్యక్షులు





కోడూరు దత్తు గౌడ్ అధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ, వర్ధంతిని నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు గుంతల రవి గౌడ్,గుర్రాల చెన్నయ్య,కామి వెంకట్రములు,అంతర్గని రాములు గౌడ్, పులిందర్ రెడ్డి,కోటల చెన్నయ్య,మార్కెట్ కమిటీ మెంబర్ రవి గౌడ్,మాజీ ఎంపీటీసీ ఆశన్న గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ తమ్మలి బాబు,గౌడసంఘం సభ్యులు, బహుజనులు పాల్గొన్నారు.

బాలానగర్ : సర్వేపల్లి పాపన్న గౌడ్ 315 వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై నిర్వహించారు. కార్యక్రమంలో లింగారం యాదయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్, కేతిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

• ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల



నవతెలంగాణ- వనపర్తి

ఊరుకొండపేట ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చిన మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితులు ఎంతటి వారైనా జీవితా ఖైదీ శిక్ష విధించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల డిమాండ్ చేశారు. మహిళపై లైంగిక దాడిని ఖండిస్తూ బుధవారం వనపర్తి పట్టణం భగత్ సింగ్ నగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సాయిలీల మాట్లాడుతూ ఆలయ సమీపంలో సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహ రించిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ కాలని వాసులు బాలకిష్టమ్మ, భాగ్యలక్ష్మి, ప్రసన్న, శివమ్మ ,జయమ్మ, కవిత, సావిత్రి, నీలమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ వన్ ర్యాంకర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ- వనపర్తి

పాన్‌గల్ మండలం బుసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కే.సుజాత గ్రూప్ వన్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ సాధించగా బుధవారం ఆమెను అభినందిస్తూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రామేశ్వరమ్మ, అంగన్వాడి యూనియన్ నాయకురాలు తిరుపతమ్మ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుసిరెడ్డి పరమేష్, కోమరి దేవేందర్. కోమారి స్వామి, ఎస్ ఎఫ్ఐ జిల్లా కమిటీ కార్తీక్ గౌడ్‌తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూర్య వంశం రాము మాట్లాడుతూ ప్రస్తుత మూసాపేట ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న ఈమెను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

పనిలేని ఉపాధి కూలీలకు భృతి ఇవ్వాలి

• తె.వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



కూలీలతో మాట్లాడుతున్న మేకల ఆంజనేయులు

నవతెలంగాణ-వీపనగండ్ల

జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో కూలీలకు పనులు కల్పించకపోతే ప్రభుత్వం కూలీలకు భృతి కింద రూ.307 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో బుధవారం ఆయన పర్యటించి వ్యవసాయ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ఆర్థిక సంవత్సరం వచ్చి రెండు రోజులలోనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త నిబంధన వల్ల మండలంలో 14 గ్రామ పంచాయ తీలో గాను ఒక సంపత్రాపల్లి గ్రామంలోని ఉపాధి పని కొనసాగిందన్నారు. మిగతా 13 గ్రామపంచాయతీలో కేంద్ర ప్రభుత్వం పెట్టిన నిబంధనలు వర్తించక రెండు రోజుల నుంచి కూలీలకు పనులకు వెళ్లడానికి వీలు లేకుండా చేశారని మండిపడ్డారు. పనులు కావాలని కూలీలు కోరుతున్న పను లు కల్పించడం లేదని దీంతో కూలీలు ఇంటి దగ్గరే ఉంటున్నారన్నారు. ఉపాధి హామీలో ప్రభుత్వం కూలీలకు పనికల్పించక పోతే చట్ట ప్రకారం ప్రతి కూలీకి భృతి క్రింద రోజుకు రూ.307 చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెరువులు, కాలువలు పూడికలు తీయకూడదని నిబంధనలు పెట్టారన్నారు. కేవలం ప్రభుత్వ బీడు భూముల్లోనే పనులు కల్పించమని నిబంధనలు తేవడంతో కూలీలకు పని లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను సవరించి ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధికి తీసుకువచ్చిన నిబంధనలను, ఉపాధి కూలీల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రుణాల బకాయి విడుదల చేయాలి

• గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాల్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న బాల్యానాయక్

నవతెలంగాణ-పాన్‌గల్

గిరిజన కార్పొరేషన్ రుణాల బకాయి నిధులు విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.బాల్యానాయక్ డిమాండ్ చేశారు. పానగల్ మండల కేంద్రంలో 219, 2020, 2021 సంవత్సరంలో గిరిజన కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యానాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన కార్పొరేషన్ ద్వారా 30 వేల మంది దరఖాస్తు చేసుకున్న వారికి ఎంపిక పత్రాలు అందజేశారన్నారు. రూ.219 కోట్లు పెండింగ్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయలేదన్నారు వనపర్తి జిల్లాలో 250 మంది లబ్ధిదారులు ఎంపిక చేసి వారి చెక్కులు కూడా అందజేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేయడానికి పూనుకుంటుం దన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను రద్దు చేసే ప్రయత్నాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకం తీసు కొచ్చి గిరిజన కార్పొరేషన్ లబ్ధిదారుల రుణాలను రద్దు చేసే ప్రయత్నం మానుకోవాలని, గిరిజన కార్పొరేషన్ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే గిరిజనులను సమీకరించి హైదరాబాదులోని బంజారా భవన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలోతెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు రవి నాయక్ ,బాలునాయక్, నాను నాయక్ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

• అదనపు కలెక్టర్ యాదయ్య

నవతెలంగాణ-వనపర్తి

రాజీవ్ యువ వికాసం పథకానికి నేరుగా(ఆఫ్ లైన్లో) కూడా దరఖాస్తులు తీసుకోవాలని అదనపు కలెక్టర్ యాదయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి దరఖాస్తు గడువును ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి జిల్లాలోని అర్హులైన వారు నేరుగా ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలకు వచ్చి దరఖాస్తు చేసుకునేలా కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తు ఫారంలను అందుబాటులో ఉంచాలన్నారు. ఏప్రిల్ 14వరకు వచ్చిన దరఖాస్తులను మండల స్థాయిలో వెరిఫై చేసి ఏప్రిల్ 20వ తేదీ లోపు జిల్లాస్థాయి కమిటీకి పంపాల్సి ఉంటుందని చెప్పారు. ఆ తర్వాత ఏప్రిల్ 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి కమిటీ దరఖాస్తులను పరిశీలించిన అనంతరం, ఎంపికైన వారికి జూన్ రెండవ తేదీన మంజూరి పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డిఓ ఉమాదేవి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్జాలుద్దీన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 6 నుంచి కబడ్డీ టోర్నమెంట్

నవతెలంగాణ -వీపనగండ్ల

చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఈనెల6 వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఓపెన్ టు ఆల్ కబడ్డీ టో ర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలను రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి అరుణ్ , కొత్త కళ్యాణ్‌రావు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తునట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 9392616982, 91826 85278, 7869240168 ,7780433082 సంప్రదించాలని పేర్కొన్నారు.

మండల స్థాయి బండలాగుడు పోటీలు..

నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబాయి మండల దగడపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ హమాలి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన మండల స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఆదివారం 6 గంటలకు జరిగే ఈ పోటీల్లో పాల్గొనే రైతులు కాడి మాను, గొలుసు, రాడ్డు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 995 1865325, 9849870675, 96529 56079, 9618507108 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

మార్చేశాడు..!

• ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్‌లా తీర్చిదిద్దిన మాస్టారు
• నచ్చి ప్రభుత్వ బడిలో చేరిన ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు
• ఉపాధ్యాయుడిని అభినందిస్తున్న గ్రామస్తులు



నగరాల మూడో సెంటర్లోని ప్రభుత్వ పాఠశాల

నవతెలంగాణ-పెబ్బేరు

పాఠశాలకు వచ్చామా.. పాఠాలు బోధించామా.. జీతాలు తీసుకున్నామా ఇక తమ డ్యూటీ అయిపోయిందని భావిస్తారు కొందరు ఉపాధ్యాయులు.. కానీ అందుకు భిన్నంగా ఓ ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలా తీర్చిదిది అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.. ఆయనే శ్రీరంగాపురం మండలం నాగరాల సెంటర్-3 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు ఎస్.విష్ణువర్ధన్ నాయుడు. ఈయన 2024 ఆగస్టులో బదిలీపై ఇక్కడికి వచ్చారు. కొత్తలో ఈ పాఠశాలకు ఇద్దరు విద్యార్థులే వచ్చే వారు. గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించగా పాఠశాలలో కనీస వసతులు కూడా లేవని తమ పిల్లలను పంపమని వారు తేల్చి చెప్పారు. దీంతో విష్ణువర్ధన్ పాఠశాల స్వరూపాన్ని మార్చేయాలనే సంకల్పంతో తన మిత్రుడి సహకారంతో పాఠశాలకు రంగులు వేయించాడు. స్వయంగా చిత్రకారుడైన ఉపాధ్యాయుడు సొంతంగా రంగులు కొనుగోలు చేసి గోడలపై అందమైన బొమ్మలు వేశాడు. స్నేహ ఫౌండేషన్, దాతల సహకారంతో ఆరు డ్యూయల్ డెస్కులు, టీవీ, బీరువా, కుర్చీలు, ఆటవస్తువులు సమకూర్చారు. ఇదంతా చూసి ప్రైవేట్ బడులకు వెళ్లే 9 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చేరారు. పక్కనే అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించినా అక్కడ టీచర్, ఆయాను నియమించలేదు. అంగన్‌వాడీకి వచ్చే ముగ్గురు చిన్నారులకు కూడా ఈ ఉపాధ్యాయుడే బోధిస్తున్నాడు. వచ్చే ఏడాది కల్లా గ్రామంలోని పిల్లలంతా ఈ పాఠశాలకే వచ్చేలా కృషిచేస్తానని విష్ణువర్ధన్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలను మార్చిన ఉపాధ్యాయుడిని గ్రామస్తులు అభినం దిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులందరూ విష్ణువర్ధన్‌లా ఉండి వారికి ప్రభుత్వ సహకారం తోడైతే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని గ్రామస్తులు అంటున్నారు.

సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం: ఎమ్మెల్యే మేఘారెడ్డి



పెబ్బేరులో బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని, సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి అన్నారు. బుధవారం ఆయన వనపర్తి నియోజకవర్గంలోని ఖిల్లాఘణపురం, పెద్ద మందడి, వనపర్తి పట్టణంలోని 1,9,20, నెంబర్ ప్రభుత్వ చౌక దుకాణాలలోని రేషన్ దుకాణాల్లో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ.5173 కోట్లు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3,309 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తునట్లు తెలిపారు. గతంలో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేవని, అక్రమ రవాణా జరిగేదని నేడు సన్న బియ్యం పంపిణీతో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆయా మండలాల ఎమ్మార్వోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలి

పెబ్బేరు: ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే మెఘారెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు పట్టణం 11వ వార్డులోని రెండవ డీలర్ షాప్‌లో లబ్దిదారులకు ఎమ్మెల్యే సన్న రక బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పెబ్బేరు మండలం, పట్టణంలో రేషన్ షాపుల సంఖ్య పెంచుతామన్నారు. త్వరలో మంత్రి పొం గులేటి శ్రీనివాస్‌రెడ్డి పెబ్బేరుకు రానున్నారని, పెబ్బేరుతో పాటు మరో 5 మండలాలను కలుపుకొని రెవెన్యూ డివి జన్ చేయబోయే కార్యక్రమానికి శ్రీకారం చుట్టే అవకాశం ఉందన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆయన మాట్లాడుతూ సాగునీటి కోసం ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందని, ప్రస్తుతమున్న నీటి నిల్వలు తాగునీటి అవసరాల కోసం ఉంచారని కర్ణాటక ప్రభుత్వంతో సాధ్యమైనంత వరకు సాగునీరు విడుదల చేయించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్ పర్సన్ ప్రమోదిని, వైస్ ఛైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రమణ్యం, డీఎస్వో విశ్వనాథ్, తహసీల్దార్ లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ సాగర్, రంజిత్ కుమార్, అక్కమ్మ, రామ్‌రెడ్డి, రామన్ గౌడ్, నరసింహ నాయుడు, గోవింద నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పేదలు ధనవంతుల్లా బతకాలి :ఎమ్మెల్యే జీఎంఆర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ - మదనాపురం

పేద ప్రజలు ధనవంతుల్లా బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని మదనాపురం మండలం తిర్మలాయపల్లె గ్రామంలో బుధవారం ఆయన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ సన్నబియ్యాన్ని కొనలేని స్థితిలో ఉన్న పేద ప్రజలు అందరిలా సమానంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేర్చుకుంటూ అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద బీఆర్ఎస్ నాయకులు విష ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. పదేండ్ల పాలనలో అప్పులను నెత్తిన పెట్టి కులుకుతున్న బీఆర్ఎస్ వల్ల నేడు కాంగ్రెస్ వడ్డీలు కడుతూ అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రజలను మభ్య పెడుతున్న మాజీ ఎమ్మెల్యేకు వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయని, ప్రజాధనాన్ని వృథా చేసిన ఘనుడన్నారు. కొత్తపల్లి లిఫ్ట్ ద్వారా మూడు మోటార్లు నడుస్తూ పంటలకు నీళ్లు అందుతుంటే స్థానిక బీఆర్ఎస్ కమిషన్ నాయకులు రైతులకు రంగు పూసేలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం అజ్జకోలు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు సన్న వడ్లు పండిస్తే ప్రజలందరికి సన్నబియ్యం అందించడం సులువన్నారు. పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని వెల్లడించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహాం లింకన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల నాగన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, నాయకులు వెంకట్ నారాయణ, నాగన్న యాదవ్, రవీందర్ రెడ్డి, శాంతన్న, రాములు, శ్రీనివాసులు, ఆయా గ్రామాల నాయకులు,రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి మద్దెల వెంకట్రాములు, తిరమలయ్య పల్లె డీలర్ వినోద్,ఆయా గ్రామాల మహిళలు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు



సమావేశంలో మాట్లాడుతున్న మండ్ల రాజు

నవతెలంగాణ-వీపనగండ్ల

ఈ నెల 20న చేపట్టనున్న కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బుధవారం సీఐటీయూ మండల నాయకులు జక్కుల ఆశన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయ న్నారు. కార్మికులు సమ్మెలు పోరాటం చేస్తున్న సందర్భంగా వారి దగ్గరికి వచ్చి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇస్తామని చెప్పి సంవత్సరం పూర్తైనా అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు ఏమి కల్పించడం లేదన్నారు. అంగన్‌వాడీ ,ఆశ, ఐకెపి, వీవోఏ లను కార్మి కులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బ్రిటిష్ కాలంలో ఏర్పడ్డ 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. పని గంటలు పెంచి వేతనాలు తగ్గించి భద్రత లేకుండా, కంపెనీ యజమాన్యాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరిస్తోందన్నారు. వాటికి వ్యతిరేకంగా ఈ నెల 20వ తేదీన అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులడు డి.బాల రెడ్డి , సీఐటీయూ మండల నాయకులు బాలగౌడ్, రంగస్వామి, బాలకృష్ణచారి, వెంకటయ్య, మధు, రామన్‌గౌడ్, ఆంజనేయులు, రామన్‌గౌడ్, ఆంజనేయులు, దుర్గయ్య, సుగుణభాయి, రాధారాణి, సువర్ణ, నీరజ, రాధ పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయండి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్



నవతెలంగాణ-వనపర్తి

కొత్తకోట, మదనపురం మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలంటూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ బుధవారం కొత్తకోటలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి వచ్చిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తకోట మండలంలోని అంగన్వాడి ఆయాలు ముమ్మలపల్లి ,పుల్లారెడ్డి కుంట, పామాపురం, రాయపేట, పాత జంగాయపల్లి, సంకిరెడ్డిపల్లి, కొత్తకోట పట్టణంలో ఐదు సెంటర్లలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని మదనపురం మండలంలోని కొన్నూరు తండా, గోపన్‌పేట, నేలివిడి తండా, దంతనూరు, రామన్‌పాడు, అగ్రహారం, నరసింగపురం, ఎల్విడి గ్రామాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం వెంటనే వాటిని భర్తీ చేయాలని, కొత్తకోట పట్టణంలో అదనంగా మరో ఆరు అంగన్వాడి పోస్టులను మంజూరు చేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వము నోటిఫికేషన్ విడుదల చేస్తుందని త్వరలోనే అన్ని సెంటర్లు ఆయా పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

హరితహారం కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

కొత్తకోట మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న హరితహారం కార్మికులకు గత సంవత్సరం అక్టోబర్ నెల నుండి మార్చి వరకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎనిమిది పార్కుల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రతినెల 5వ తేదీన వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన దళితుడు మీసాల రాముపై దాడి చేసిన కఠినంగా శిక్షించాలని, వారిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తన పొలంలో పశువులు పడ్డాయనే కోపంతో అదే గ్రామానికి చెందిన బండారు కృష్ణయ్య మీసాల రాముడు పై దాడి చేసి కులం పేరుతో దూషించారన్నారు. నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

పాపన్న గౌడ్ ఉద్యమ తీరు స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తిలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

బహుజన రాజ్యాధికారం కోసం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఉద్యమించిన తీరుస్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఆయన వనపర్తి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సభల్లో పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలను ఏకంచేసి గోల్కొండ కోట జయించి బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో వనపర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, యువ నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల యూత్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, వెంకట్రావు, ఆగారం ప్రకాష్, క్యామరాజు, ఎల్లగౌడు, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో నివాళి అర్పిస్తున్న అఖిలపక్ష నాయకులు

అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ వనపర్తి లో మహనీయుల విగ్రహాలపై అగ్రకులాల నాయకులచే రాజకీయ గ్రహణం ఏర్పడిందని, అందుకే బీసీ మహనీయుల విగ్రహాల దగ్గర రాజకీయం చేయకుండా త్వరగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ మెంబర్ గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కొత్తగొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, భాస్కర్, సత్యం సాగర్, శ్రీధర్ గౌడ్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..



పెబ్బేరులో నివాళి అర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

పెబ్బేరు: పురపాలక కేంద్రంలో గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. పెబ్బేరు శుభాష్ చౌరస్తాలో సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ తొలి బహుజన వీరుడు పాపన్న గౌడ్ అనికొనియాడారు. పాపన్నగౌడ్ ను ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా ఎదుగాలనీ జిల్లా బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్ర మంలో గౌడ సంఘం నాయకులు బస్వరాజు గౌడ్, రమేష్ గౌడ్, నర్సింహా గౌడ్, రాము గౌడ్, భీచుపల్లి గౌడ్, రాజు గౌడ్, బాల గౌడ్, కర్ణాకర్ గౌడ్, వెంకయ్య గౌడ్, మోహన్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాలొగొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: పట్టణంలోని గాంధీ చౌక్‌లో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య గౌడ్ , అలివేందర్ గౌడ్, పిన్నంచర్ల అక్కల మల్లేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, హరీష్ గౌడ్ ,గిరిధర్ గౌడ్, ఏ.నర్సింలు గౌడ్, చందు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో గౌడ సంఘం నాయకుల నివాళి

కల్వకుర్తిలో పేకాట రాయుళ్ల అరెస్ట్
-ఎస్ఐ మాధవరెడ్డి

నవతెలంగాణ - కల్వకుర్తి

పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్ లో అఖిల్ అనే వ్యక్తి ఇంటిలో క్రాంతి అనే వ్యక్తి పేకాట ఆడిపిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆకస్మికంగా తనిఖీ చేయగా ఏడుగురు వ్యక్తులు మూడు ముక్కలాట పేకాట ఆడుతూ పట్టుబడినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. అందరినీ 1) అఖిల్ 2)క్రాంతి 3)సత్యం యాదవ్ 4)సంతు యాదవ్ 5)వంశీకృష్ణ 6)బురాన్ 7) ప్రశాంత్ లను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి 66,700 నగదు మరియు పేక ముక్కలను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.

అంబేద్కర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం కొరటికల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. మండలంలోని అంబేద్కర్ సంఘాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల బాధ్యులు చింతల నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు ఆర్యపల్లి ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కొరకు గత వారం రోజుల క్రితం స్థానిక పంచాయతీ కార్యదర్శికి, ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన వారి నుండి అనుమతి రాకపోవడంతో బుధవారం మండల ఉపతహసిల్దార్ పరుశ నాయక్ కలిసి విగ్రహ నిర్మాణానికి అనుమతించాలని కోరి ఆయనకు వినతిపత్రం అందించారు. వినతి పత్రం స్వీకరించిన ఉప తాసిల్దార్ పరశు నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్గాం గారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. యువత అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇచ్చి విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు బాలరాజు, ఎల్లయ్య,కేవీపీఎస్ మండల నాయకులు ప్రసాద్, లక్ష్మణ్, ప్రశాంత్, గ్రామ నాయకులు శ్రీశైలం, ఆనంద్, అనిల్, లక్ష్మయ్య సైదులు,సాయిబాబు, దాసు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'పది'పరీక్షలు

- డీఈఓ రమేష్ కుమార్
- చివరి సోషల్ పరీక్షకు 99.75 శాతం హాజరు నమోదు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ సంఘటనలు జరగ కుండా నిర్వహించామని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న చివరి సోషల్ పరీక్షను డీఈఓ రమేష్ కుమార్ పరిశీలించారు. అనంతరం డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు ముగిశా యని డిఈఓ తెలిపారు. ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధి కారులు, ఇన్వి జిలేటర్లు కి కేటాయించిన బాధ్యతలను సక్ర మంగా నిర్వహించారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఏ చిన్న ఘటన కూడా జరగకుండా జిల్లాలో జాగ్రత్తలు పాటించిన చీఫ్ సూపరిండెంట్లు, డిపార్మెంట్ల అధికారులు, ఇన్విజిలేటర్లు, పరీక్షల నిర్వహణ అధికారులందరిని డిఇఓ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో తనిఖీ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘ టన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. బుధవారం జరిగిన చివరి సోషల్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా నిర్వచించిన 60 పరీక్షా కేంద్రాల్లో 10,555 మంది విద్యార్థులకు గాను 10,529 మంది విద్యార్థులు నేటి సాంఘిక శాస్త్రం పరీక్షకు హాజరయ్యారని, 26 మంది విద్యా ర్థులు నేటి పరీక్షకు గైర్హాజరయ్యారని,99.75% హాజరు శాతం నమోద యిందని డీఈవో తెలిపారు. గత నెల 21వ తేదీ నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు జిల్లాలో పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అదనపు కలెక్టర్ పి అమరేందర్, వివిధ శాఖల అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శిం చామన్నారు.

చారకొండ : విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. మార్చ్ 21 నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈరోజు చివరి పరీక్ష కావడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ పరీక్ష హాల్లో నుంచి బయటికి వచ్చారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 171 మంది గాను 171 మంది హాజరయ్యారని డిఈఓ రమేష్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

హెచ్‌సీయూ భూమి వేలం ఆపాలని ధర్నా



నవ తెలంగాణ - మహ బూబ్‌నగర్ ప్రాంతీయ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్కు సంబంధించిన 400 ఎకరాల భూములను పెట్టుబడుదారులకు అమ్మడం ద్వారా ఆదాయ మార్గాలను వెతుక్కోవడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు విమర్శించారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం బస్టాండ్ సెంటర్లో నిరసన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 గ్యారంటీలను అమలు చేయలేక భూముల అమ్మకాళ్ల ద్వారా పాలన సాగించటం దుర్మార్గమైన చర్య అని తక్షణమే భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడాలని సెంట్రల్ యూనివర్సిటీ భూములు చాలా విలువైన భూములను పరిశోధనకు సంబంధించిన ఎన్నో అంశాలు దానిలో ఉన్నాయని అలాంటి భూములను వేలం వేయడం ద్వారా నిధులు సమకూర్చుకోవడం అన్యాయమని వెంటనే భూముల వేళలని ఆపాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ కందికొండ గీత జిల్లా కమిటీ సభ్యులు పొదిలి రామయ్య, గుంపల్లి అశోక్, జిల్లా నాయకులు నాగపూర్ మధు గోవింద్ రవి మల్లయ్య ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు బత్తిని రాము వంశీ తదితరులు పాల్గొన్నారు

మహబూబ్‌నగర్ డెస్క్ : హెచ్ సీయూ భూముల వేలం పాటను ఆపాలని, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెంట్లవెల్లి పాత బస్టాండు ఆవరణంలో నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్లకు తారాదత్తం చేసే అనాలోచితమైన నిర్ణయాన్నివెనక్కి తీసుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిమ్మ స్వామి, నరసింహ, అబ్దుల్లా, పెంటయ్య స్వామి, లక్ష్మీ దేవమ్మ, కృష్ణ, రాము, మద్దిలేటి, ఈశ్వర్, చందు రజిత, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి బాలస్వామి, మండల కమిటీ సభ్యులు శివరాములు,పిఎం శాఖా కార్యదర్శి బాల్‌లింగం, భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు బి.భాస్కర్, నరామోని సుధాకర్, శ్రీశైలం ఆటోట్రాలి కార్మికులు భాషామోని వెంకటయ్య, నారమోని పర్వతాలు, కార్మికులు యేషాల గెలవయ్య, లేట్టుపల్లి వెంకటయ్య, బంధపల్లి రామస్వామి, శేఖర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూముల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలనికేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కల్వకుర్తి పట్టణంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిలుక బాల్రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జగన్ కల్వకుర్తి విజయ్,అర్చన, సౌజన్య, మానస, పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ ప్లాట్లను కాపాడాలి..
- అక్రమ నిర్మాణాలు తొలగించాలంటూ ధర్నా
- ఊరుకొండ గ్రామ ప్రజలు.

నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రమైన ఊరుకొండ గ్రామపంచాయతీ అవసరాల కోసం.. గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న ప్లాట్లు 88, 91, 92, 93, 94 నెంబర్లు గల వాటిని ప్రభుత్వ అధికారులు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఊరుకొండ గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు టెంటు వేసి గ్రామ పంచాయతీ ప్లాట్లు కాపాడా లంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు మాట్లాడుతూ.. ఊరుకొండ మండల కేంద్రంలోని కొత్త కాలనీలో 401, 404 సర్వే నెంబర్లో గల భూమి అప్పటి ప్రభుత్వం కొనుగోలు చేసి.. గ్రామంలోని నిరుపేదలకు మాత్రమే ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ అవసరాల కోసం ప్లాట్ నెంబర్లు 88, 91, 92, 93, 94 గల ప్లాట్లను గ్రామపంచాయతీ ఆధీనంలో ఉంచడం జరిగిందని, గ్రామానికి చెందిన కొంతమంది స్వార్థపరులు ఇట్టి ప్లాట్లపై కన్ను వేసి దొంగ పట్టాలను సంపాదించి వాటిని కబ్జా చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణ పనులను చేపడుతున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై కొన్ని రోజులుగా గ్రామ పంచాయతీకార్యదర్శికి మరియు ఎంపీడీవోకు మరియు తహసిల్దార్ కు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని వాపోయారు. తహసిల్దార్ కార్యాలయం ముందు టెంట్ వేసి గ్రామపంచాయతీ ఆస్తిని కాపాడాలని గ్రామస్తులందరూ ధర్నా చేపట్టారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉన్నతధికారులు స్పందించి గ్రామపంచాయతీ ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఊరుకొండ గ్రామ ప్రజలందరూ కలిసి రాస్తారోకో మరియు కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి.అమరేందర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20 నుంచి 26 వరకు జరగబోయే తెలంగాణ సార్వత్రిక ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు బుధవారం అదనపు కలెక్టర్ పి అమరేందర్ తన ఛాంబర్‌లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి పట్టణాల్లో మొత్తం ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేశామని, ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సీకి సంబంధించి 4 సెంటర్లలో 404 మంది విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్ 4 సెంటర్లలో 736 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 1 పరీక్షా కేంద్రంలో 307 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లను ఆయా మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. అధికారులందరు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సాధారణంగా అన్ని పరీక్షల మాదిరిగానే సార్వత్రిక పరీక్షలకు కూడా అవే నిబంధనలు వర్తిస్తాయని, అధికారులందరూ తప్పనిసరిగా పరీక్షల నిబంధనలు పాటించాలని పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లకు అనుమతి లేదని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి 26వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 నుండి 12 మధ్యాహ్నం వరకు పదోవతరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం సెషన్ మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ఇంటర్మీడియట్ రెండోవ సంవత్సరం విద్యార్థుల థియరీ పరీక్షల తరువాత, ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్ 26 నుండి మే 3, 2025 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివకుమార్, ఆయా మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, పాల్గొన్నారు.

వర్గ పోరాటాలు ఉధృతం చేద్దాం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) అఖిల భారత 24వ మహాసభల ప్రారంభం సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో సీనియర్ నాయకులు కామ్రేడ్ అబ్దుల్లా ఖాన్ బస్టాండ్ సెంటర్లో సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వరదం పర్వతాలు మాట్లాడుతూ కేంద్రాల్లో బిజెపి అనుసరిస్తున్న పెట్టుబడిదారీ వర్గా అనుకూల విధానాలకు వ్యతిరేకంగా మరియు మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశంలో వర్గ పోరాటాలు చేయడానికి సిపిఎం అఖిలభారత మహాసభలు మేదో మదనం చేయబోతున్నాయని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని బిజెపి అనుసరిస్తున్న మత మౌఢ్యం కు వ్యతిరేకంగా దేశ ప్రజలందరినీ ఐక్యపరిచి పోరాటాలు ఉధృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, కే గీత జిల్లా కమిటీ సభ్యులు పొదిలి రామయ్య, గుంపల్లి అశోక్, జిల్లా నాయకులు మధు, యాదయ్య ,వెంకటేష్ ,రవి, బత్తిని రాము ,అంతటి మహేష్, పాల్గొన్నారు

మహబూబ్‌నగర్ డెస్క్ : కోడేరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ 24వ జాతీయ మహాసభల ప్రారంభం సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పీ. నరసింహ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి రవి, డి శివయ్య, వీ రవి, వీ రాజు, వి రాజేష్, ఎస్ నరసింహ, డి కృష్ణ, కే లక్ష్మయ్య గ్రామ పంచాయతీ కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ లో ని పార్టీ కార్యాలయం వద్ద సిపిఎం సీనియర్ నాయకులు చిలక బాల్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కెవి (కె.వెంకటేశ్వర్లు) పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పరశురాములు రైతు సంఘం నాయకులు కిషోర్, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్, కల్వకుర్తివిజయ్ ,సిఐటియు నాయకులు మల్లేష్



కెవిపిఎస్ నాయకులు చంద్రయ్య మరియు కళాకారులు సౌజన్య, మానస, అర్చన, రాము, పాల్గొన్నారు.

బల్మూరు : సీపీఐ(ఎం)24 వ అఖిలభారత మహాసభలు తమిళనాడు రాష్ట్రంలోని మధురై పట్టణంలో జరుగుతున్న సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల లో సిపిఐ(ఎం) జెండా ఆవిష్కరించారు. కార్యక్ర మంలో మండల కార్యదర్శి శంకర్ నాయక్ ,మండల నాయకులు ఎండీ లాల్ మమ్మద్ ఆంజనేయులు, ఆసిఫ్, బాలు శ్రీరామ్ రాయుడు మహేందర్ నాగయ్య ఉన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల పరిధిలోని కంసానిపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) అఖిలభారత మహాసభల ప్రారంభ సూచకంగా ఏప్రిల్ 2 నుండి 6 వరకు తమిళనాడు రాష్ట్రం మదురై పట్టణంలో జరుగుతున్న సందర్భంగా కంసానిపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు బుధవారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మాచర్ల రామస్వామి, పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కిష్టయ్య, కామ్రేడ్ ఆలూరు రాములు, వెంకటయ్య, నిరంజన్, మాడిశెట్టి నారాయణ, పర్వతాలు, ఇదమయ్య తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : సిపిఎం పార్టీ 24 వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని బుధవారం వంగూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాలస్వామి,మండల కమిటీ సభ్యులు శివరాములు, వంగూరు శాఖ కార్యదర్శి వెల్తూరి బాలింగం, భవన నిర్మాణ కార్మిక నాయకులు భాస్కర్ ,సుధాకర్ కార్మికులు భాషమోని వెంకటయ్య ,ఏషాల గెలవయ్య, లట్టుపల్లి వెంకటయ్య,శేఖర్, పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

-ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇటీవల సామూహిక అత్యాచారానికి గురైన మహిళకు పునరావాసం కల్పించాలని కోరుతూ ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ ఎస్పీ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయం దర్శనానికి వెళ్లినటువంటి మహిళ పై అర్ధరాత్రి సమయంలో గుడి దగ్గర నుంచి బహిర్ భూమికి వెళ్ళగా అక్కడ కాపు కాశి కొంతమంది వేచి చూస్తున్న కామందులు ఏడు మంది బలవంతంగా నిర్బంధించి నా నా రకాలుగా హింసించి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు పాల్పడటం హేయ మైన చర్య అని ఈ దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పునరావాసం కింద 25 లక్షల ఆర్థిక సహాయంతో పాటు అన్ని రకాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా పేరుగాంచిన దేవాలయాలకు పోలీస్ అధికారులని రక్షణగా ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు భవిష్యత్తులో ఏ మహిళకు ఇలాంటి పరిస్థితి దాపరించకుండా దేవాలయాల పరిసర ప్రాంతాలలో పరిష్కమైన చర్యలను చేపట్టడంతో పాటు మద్యాన్ని కూడా విధించాలని దేవాలయ పరిసర ప్రాంతాల్లో నిషేధించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు సునీత నాయకులు చంద్రమణి భవాని రజిని పాల్గొన్నారు

తాడూర్ : ఊరుకొండ మండలం ఊరుకొండ పేట దేవాలయం దగ్గర శనివారం రాత్రి కామందులు తప్ప తాగి ఒక మహిళపై అత్యాచారం చేసి తీవ్రమైన చిత్రహింసలకు గురిచేసి గాయపరచడం జరిగిందని ఇలాంటి సంఘటనలు జరగడం



ప్రజాస్వామ్యంలో చాలా దుర్మార్గమైన చర్య అని ఇటువంటి సంఘటనలు ప్రజలందరూ ఖండించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు తాడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత మహిళను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ,రాములమ్మ, చిన్నమ్మ, కృష్ణమ్మ, చిన్నయ్య ,చంద్రకళ, నాగులమ్మ తదితరులు ఉన్నారు.

వంగూరు : ఉర్కొండ పేట ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లిన మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన 8 మంది దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని సిపిఎం వంగూరు మండల కమిటీ కార్యదర్శి బి.బాలస్వామి, మండల కమిటీ సభ్యులు బి శివరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య శ్రీను,శ్రీశైలం ,గెల్వయ్య ,భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

కల్వకుర్తి టౌన్ : ఊరుకొండ పేట అత్యాచారం ఘటన సభ్య సమాజం తలదించుకునేలా అత్యంత హేయమైన చర్య అది కూడా గుడిలో పనిచేసే వ్యక్తి ఇలాంటి ఘటనలకు పాల్పడితే వచ్చే భక్తులు భయ భ్రాంతులకు గురవుతారని ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగినట్లుగా అనుకుంటున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం డిటి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పులిజాల పరుశురాములు చిలుక బాల్రెడ్డి కిషోర్ (సిఐటియు) భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవిపిఎస్ జిల్లా నాయకుడు చంద్రయ్య తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు రాము నాయకుడు పరుశు రాములు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులతో నిరసన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాట్లాడుతూ ఊరుకొండపేటలో మహిళపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.కార్యక్రమంలో దాసు, శేఖర్, చింటూ, శిరీష, మాధవి, నవీన్, సురేష్, అంజి, విద్యార్థులు పాల్గొన్నారు.

చారకొండ : ఊర్కొండ పేటలోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో మహిళ పై అత్యాచారానికి పాల్పడిన గ్యాంగ్ రేపిస్టులను వదిలిపెట్టకుండా చట్టపరంగా వారిని కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మహారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్న ఆ చట్టాలు అమలు చేయకపోవడం ప్రభుత్వాల వైఫల్యమే కారణం బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు

అచ్చంపేట : ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయ దైవదర్శనానికి వచ్చిన వివాహిత మహిళపై దేవాలయ పరిసర ప్రాంతంలో సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు ఏ నిర్మల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అచ్చంపేటలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురా ద్లు బాలమ్మ వెంకటమ్మ, నారమ్మ, కృష్ణమ్మ, బుజ్జమ్మ లక్ష్మమ్మ, అలివేల అంజమ్మ ఉషమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.





కల్వకుర్తి టౌన్‌లో..

సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి గొప్ప వరమని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు వంగ రాజశేఖర్ గౌడ్ అన్నారు. కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు చౌటబెట్ల గ్రామానికి చెందిన మురకొండ బాలకృష్ణ అనారోగ్యంతో బాధపడుతున్నడంతో వారికి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గారి పుర్తి సహాయ సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి 50వేల రూపా యలు మంజూరు చేయించి, వాటికి సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వంగ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందన్నారు. అదేవిధంగా మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అన్నివర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేసేది ఎవరు ?

నవతెలంగాణ - వంగూరు

వంగూరు మండలంలోని జాజాల గ్రామంలో అక్రమ ఇసుకను అడ్డుకోవాలని అని రైతుల నిరసన కార్యక్రమానికి దిగారు. ఈ సందర్భంగా ఇప్పటికే రెండు మూడు సార్లు నిరసనలు చేసినప్పటికీ కూడా ఎలాంటి స్పందన లేదంటే పోలీస్ రెవెన్యూ అధికారుల కనుసందానంలోనే ఈ మాఫియా జరుగుతున్నట్లు తెలుస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇసుక మాఫియా గురించి పలుమార్లు పేపర్ న్యూస్ వచ్చినా గాని అధికార ప్రభుత్వ యంత్రాంగము నిమ్మకునీరు ఎక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామ రైతులు మరియు సీపీయం పార్టీ నాయకులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఈ ఇసుక మాఫియా మీద ప్రభుత్వము చట్టపరంగా చర్యలు చేపట్టాలని గ్రామ రైతంగం కోరుతున్నది లేనియెడల త్వరలో ఎస్పీ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జిలకర సైదులు శంకరయ్య గడ్డం బాలయ్య రామకృష్ణ సీపీఐ(ఎం) నాయకులు లక్ష్మయ్య బెల్ల బీరయ్య నాగరాజు శ్రీనివాసులు కోడల శంకరయ్య మరియు గ్రామ రైతులు పర్వత రెడ్డి దినేష్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మరియు యువకులు జిలకర హరీష్ పులిజాల కళ్యాణ్ పెరుమాండ్ల భాను తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి పాటుపడతా

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

జిల్లాలోని వికలాంగుల సంక్షేమం కోసం పాటుపడతానని తెలుగు రాష్ట్రాల ఐ ఎన్ టి యు సి కార్యదర్శి బంగారు పర్వతాలు అన్నారు. బిజినేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా వికలాంగుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఐఎన్టీయూసీ తెలుగు రాష్ట్రల కార్యదర్శి, డిసిసి ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికలాంగుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బంగారి పర్వతాలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ అందించే సంక్షేమ ఫలాలు అందేందుకు పాటుపడుతున్నాడని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో ఉన్నత స్థాయికి వెళ్తికి పేదలకు మరిన్ని సేవలందించి కలకాలం ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిద్దె రాములు, నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ మెంబర్ వాల్య నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దుల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంఢ పాష వెంకటేష్ గౌడ్, మిద్దె శ్రీనివాసులు, మహాదేవుని పెట్ ఉపసర్పంచ్ బాలపీరు, పాలెం ఉపసర్పంచ్ చిక్కోంద్రా రాములు, అంజద్, తవ్విక్, అజ్జు, మిద్దె కురుమయ్య, రామకృష్ణ, కురుమయ్య, బాలయ్య, రాజ్ కుమార్, పర్వతాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి మొల్గర పరుశ రాములు, వికలాంగుల మండల అధ్యక్షుడు ఎద్దుల వెంకటస్వామి, జిల్లా కోశాధికారి వడ్డేమాన్ రాజు, మరియు సభ్యులు నిరంజన్ యాదవ్, శ్రీదేవి, కలమ్మ, సరిత, రామ్మోహన్, వట్టెం ఆంజనేయులు, అంజన్ రెడ్డి, వెలుగొండ శివయ్య, వడ్డేమాన్ నాగయ్య, ఎండి సల్మాన్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా

నవతెలంగాణ - కల్వకుర్తి టౌన్

వ్యవసాయానికి ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడానికి కృషి చేస్తున్నామని స్థానిక. ఏఈ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఈ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడితే సిబ్బంది వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. వేసవికాలంలో అధిక డిమాండ్ ఉన్నప్పటికీ విద్యుత్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.లో వోల్టేజి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని, ఎక్కడైనా విద్యుత్ సరఫరా లో సమస్య ఉత్పన్నమైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తేవాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన రైతులకు సూచించారు.

ఎల్ హెచ్‌పీఎస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ - చారకొండ

లంబాడి ఐక్యవేదిక తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతుండగా ఎల్ హెచ్ పి ఎస్ నాయకులను చారకొండ పోలీసులు అరెస్టు చేశారు. ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు నేనావత్ సరిరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం లంబాడ జాతికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ప్రకారం గా మంత్రి పదవి ఇవ్వకపోవడం చాలా దుర్మార్గం అన్నారు మా జాతి మీద కుట్ర తోటి మంత్రి పదవి ఇవ్వకపోవడానికి కారణం ,ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న, అన్ని పదవులు ముఖ్యమంత్రి గారి ఆధీనంలో పెట్టుకోవడం తెలంగాణ ప్రభుత్వానికి సిగ్గుచేటు. అంతా రెడ్డి రాజ్యం అయింది తెలంగాణలో, ఇది ఇట్లాగే కొనసాగితే మీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు వదలమన్నారు. అరెస్ట్ అయిన వాళ్లలో నేనావత్ రాజేష్, మల్లేష్, శ్రీరామ్,బలరాం, గణేష్ నాయక్ ఉన్నారు

పేదలకు నాణ్యమైన సన్నబియ్యం

• అదిషనల్ కలెక్టర్ బేన్ షాలం



నవతెలంగాణ - క్రిష్ణా
ప్రభుత్వం పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందజేస్తున్నదని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలం తెలిపారు. బుధవారం కృష్ణా మండలంలో చౌక ధర దుకాణంలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికీ సన్న బియ్యం అందజేస్తామని తెలిపారు. అలాగే మండలంలోని మూడుమాల్, మురహరదొడ్డి గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు పేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో తహసీల్దార్ బీ. వెంకటేష్, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, నాయకులు రాజప్ప గౌడ, షేక్ సర్ఫరాజ్, మహాదేవ, పల్లె సురేష్, డీలర్ శ్రీనివాస్, రాజప్ప గౌడ, షేక్ సర్ఫరాజ్, వాకిటి భీమశంకర్, వెంకటేష్, తమప్ప, దేవేంద్రప్ప, రాకేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్



నవ తెలంగాణ - నారాయణపేట
నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ హర్యాన రాష్ట్రాలలోని వివిధ ఆసక్తికరమైన అంశాలు కళారూపాలు వంటకాలు పండుగలు స్మారక చిహ్నాలు క్రీడలు తదితర వాటిని విద్యార్థులకు తెలియజేసేలా ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం ద్వారా జాతీయ సమైక్యత, ఐక్యమత్యం, సోదర భావం, భిన్నత్వంలో ఏకత్వం జాతీయ సమైక్యత స్ఫూర్తిని ప్రోత్సహిస్తుందని దేశ ప్రజల మధ్య భాషా సంబంధాలు, భిన్న సంస్కృతుల ప్రజల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ భాషా ఉపాధ్యాయులు యశ్వంత్ లాంగ్డే, విజయలక్ష్మి, సునీత ఉపాధ్యాయులు బాలాజీ, రఘు, వసంత్, సూర్య ప్రకాష్ వనజ సజిదా బేగం, ప్రసన్న లక్ష్మి, శారద, రవి, సుధాకర్, భీమయ్య, వెంకటప్ప, బందయ్య, వెంకటయ్య, స్వప్న, అంజనేయులు నవీన్ సత్యం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

• మండల అధికారులు



నవతెలంగాణ - క్రిష్ణా
ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని మండల అధికారులు తెలిపారు. మండలంలోని హిందూపూర్ గ్రామ అవ్వకాలనీలో బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ ఐకేపీ సమాఖ్య సంఘాం ద్వారా తహసీల్దార్ బీ వెంకటేష్, ఎంపీడీవో జానయ్య, వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఏపీఎం బస్వరాజు మాట్లాడుతూ వరి క్వింటాల్ ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2320లు, బీ గ్రేడ్ రకానికి రూ.2300లకు ప్రభుత్వం కొనుగోలు చేయనుందని. వరి ధాన్యంలో తేమశాతం 17 శాతం ఉండేటట్లు చూసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు గమనించి దళారులను ఆశ్రయించి వారి చేతిలో మోసపోకుండా వరి ధాన్యాన్ని తేమశాతాన్ని తగ్గించి, వరిధాన్యాన్ని శుభ్రపరచి ప్రభుత్వ కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, లక్ష్మీనారాయణ గౌడ్, పల్లె సురేష్, షేక్ సర్ఫరాజ్, మహేష్, పంచాయతీ కార్యదర్శి మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ వర్కర్స్..

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

• టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు భుట్టో



నవతెలంగాణ - క్రిష్ణా
ఏప్రిల్ 5న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుటో కోరారు. మండలంలోని గుడేబల్లూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు లేక, జీవో నెం.60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు పీఎఫ్ , ఈఎస్ఐ అమలు చేయాలని అన్నారు. కార్మికులకు మల్టీపర్పస్ జీవో 51 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు హుసేనప్ప, ఎల్లప్ప, వెంకటేష్, సాబెమ్మ మహదేవమ్మ, పద్మమ్మ హుసేనమ్మ నరసింహులు, శ్రీను, లక్ష్మన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గద్వాల మండలంలోని వీరాపురం గ్రామం వద్ద ఉన్న ఎస్ఆర్ విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... జోగు లాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం వెంక టోని పల్లి గ్రామానికి చెందిన నవీన్ (30) వీరాపురం దగ్గర ఉన్న ఎస్ఆర్ విద్యానికేతన్ స్కూల్‌లో సెంట్రింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు ఐరన్ అట్టడి విద్యుత్ వైర్లపై పడి నవీన్ మృతి చెందినట్లు సమాచారం. నవీన్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

• గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పీ.నరసింహ్మాగౌడ్



నవతెలంగాణ - మక్తల్
తెలంగాణ రాజస్థాపకుడు సర్దార్ పాపన్న ఆశయాలను కొనసాగిద్దామని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ. నరసింహ్మాగౌడ్ పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నం వీరుడుగా సర్దార్ పాపన్న నిలిచాడని చెప్పారు. గ్రామదేవతల ప్రాధాన్యతను పెంచి తెలంగాణ సంస్కృతిని చాటిన మహా వీరుడని ఆయన సేవలను కొనియాడారు. లండన్ విక్టోరియా మ్యూజియంలో శాశ్వత శిలాశాసనంతో ప్రత్యేకంగా పుస్తకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని సర్దార్ పాపన్న 30 సంవత్సరాలు పాలించిన చరిత్ర ఉందన్నారు. రాజరిక పాలన ఎవరి సొత్తు కాదని నిరూపించిన బహుజన వీరుడు దళిత బహుజన ఆరాధ్య దైవం సర్దార్ పాపన్న అని అన్నారు. ఇలాంటి మహా వీరుడిని కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి

నవ తెలంగాణ - నారాయణపేట
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) నాయకులు ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలను కలిగి భవిష్యత్ తరానికి అత్యున్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని శాస్త్రవేత్తలను అందిస్తున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు . విశ్వవిద్యాలయాల్లో నూతన కోర్సులను ప్రవేశపెట్టి పరిశోధనలకు అధిక నిధులను వెచ్చించడం మానేసి విశ్వవిద్యాలయ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. తమ భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న హెచ్ సీయూ విద్యార్థుల పట్ల పోలీసులు కర్కషంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు చేస్తున్న పోరాటాలకు అండగా హెచ్‌సీయూను ముట్టడించిన సీపీఐ (ఎం) నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని విమర్శించారు. విద్యార్థులు, నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని భూములను విశ్వవిద్యాలయానికి అందించే వరకు విద్యార్థుల పక్షాన పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గోపాల్, బలరాం, అంజిలయ్య గౌడ్, జోషి, అరుణ్ కుమార్, బొమ్మన్‌పాడుబాల్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ - దామరగిద్ద
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులు సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాయకులు విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు విద్యార్థులు ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో రాష్ట్ర ప్రభుత్వం అణచివేస్తుందని విమర్శించారు. యూనివర్సిటీకి సంబంధించిన భూములపై ప్రభుత్వం అడుగుపెట్టే అర్హతలేదని అన్నారు. భవిష్యత్‌లో విశ్వవిద్యాలయాలను పరిశోధన కేంద్రాలుగా మార్చి అభివృద్ధి చేయడం మానేసి యూనివర్సిటీలలోకి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 400 ఎకరాల భూమి హెచ్‌సీయూకు అప్పగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన సీపీఐ(ఎం) నాయకత్వాన్ని విడుదల చేసి విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను కలు పుకొని దీర్ఘ కాల ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్, జోషి, అరుణ్, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

నవ తెలంగాణ - నారాయణపేట
రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్ తెలిపారు. బుధ వారం ఎంపీడీవో, తహసీల్దార్ లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబందిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, లక్ష రూపాయల యూనిట్ 90 శాతం సబ్సిడీతో, రెండు లక్షల రూపాయల యూనిట్ 80 శాతం,4 లక్షల వరకు 70 శాతం సబ్సిడీ యూనిట్లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 200 శాతం సబ్సిడి, ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందెందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండులక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తు దారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని పేర్కొన్నారు. వ్యవసా యేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటు దారులకు 60 సంవ త్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకుశాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాం గులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫో టో, దుర్భల నమూనా ధ్రువీకరణ పత్రాలు ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్‌లైన్‌లో కూడా దర ఖాస్తు చేయాలని అన్నారు. లబ్దిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్,

వ్యాపార నిర్వ హ ణలో పాటిం చాల్సిన పై శిక్షణ కూడా అంది స్తామని అన్నారు. ఆసక్తిగల యువతి, యువకులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎంఏ రషీద్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.



నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి..

స్థల పరిశీలన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల
ధరూర్, కేటీదొడ్డి మండల కేంద్రాలలో నూతన పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణాలకు ఎంపిక చేసిన స్థలాలను జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు, డీఎస్పీ వై. మోగిలయ్య , గద్వాల్ సీఐ టీ శ్రీనుతో కలిసి పరిశీలించారు. ధరూర్ మండల ప్రజల సౌకర్యార్థం , మండల ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా ధరూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న స్థలాన్ని, పారుచర్ల స్టేజీ దగ్గర, జాంపల్లి గ్రామం దగ్గర ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలాల్లో ప్రజలకు అనువైన స్థలాన్ని ఎంపిక చేసి త్వరలో నుతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అలాగే కేటీ దొడ్డి మండల కేంద్రంలో ఇప్పటికే ఎంపిక చేసిన పోలీస్ స్టేషన్ స్థలాన్ని ఎస్పీ సందర్శించి భూమికి సంబంధించిన వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ ఏ.ఈ అనీల్ శాస్త్రి, ధరూర్, కేటీదొడ్డి ఎస్ఐలు శ్రీ హరి, శ్రీనివాస్ లు, ధరూర్ పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

ఇందువాసిలో సీసీరోడ్డు పనులు



నవతెలంగాణ - గట్టు
గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో గ్రామాల్లోని సీసీరోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే.. సీసీరోడ్లు వేయడం సహజం కానీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీరోడ్ వేసిన ఘటన గట్టు మండలంలోని ఇందువాసి గ్రామంలో చోటుచేసుకుంది. గట్టు ఎస్ఐ కేటి మల్లేష్ కథనం ప్రకారం.. ఇందువాసి గ్రామంలో ఒక గల్లీలో 18 ఫీట్ల వెడల్పులు వేయవలసిన సీసీరోడ్డు వేయడానికి వెడల్పు దక్కుతుందని ఉద్దేశంతో బండలను తొలగించి ఇండ్లలో ఉన్నవారు సీసీరోడ్లు తగ్గించి 16 ఫీట్లు వేయాలన్న ఇండ్లవారు. వినక పోవడంతో ఈ విషయాన్ని ఏఈ పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి గట్టు ఎస్ఐతో పాటు మల్దకల్ ట్రెనింగ్ ఎస్ఐ స్వాతి, కేటీదొడ్డి ఎస్ శ్రీనివాసులు బృందంతో గ్రామానికి చేరుకొని ప్రజలకు నచ్చజెప్పి సీసీరోడ్డును దగ్గరుండి వేయించినట్లు తెలిపారు.

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలి

• ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలి
• శాంతినగర్‌లో సీపీఐ(ఎం) ఆందోళన

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులు సీపీఐ(ఎం) నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాయకులు విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం శాంతినగర్ అంబేద్కర్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచా గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకు సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో అణచివేస్తుందని విమర్శించారు. యూనివర్సిటీకి సంబంధించిన భూములపై ప్రభుత్వం అడుగుపెట్టే అర్హత లేదని అన్నారు. భవిష్యత్‌లో విశ్వవిద్యాలయాలను పరిశోధన కేంద్రాలుగా మార్చి



అభివృద్ధి చేయడం మానేసి యూనివర్సిటీలలోకి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులను ప్రోత్సహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 400 ఎకరాల భూమి హెచ్‌సీయూకు అప్పగించాలని రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన సీపీఐ(ఎం) నాయకత్వాన్ని విడుదల చేసి విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను కలుపుకొని దీర్ఘ కాల ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఏ. పరంజ్యోతి, రేపల్లె దేవదాసు , నాయకులు వేణు, శేఖర్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు నాణ్యమైన సన్నబియ్యం : కలెక్టర్

నవతెలంగాణ - ధరూర్
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తోందని, ప్రజలు అమ్ముకోకుండా తమ వినియోగానికి మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాలో 335 రేషన్ షాపుల ద్వారా 1.62 లక్షల రేషన్ కార్డుదారులకు,5.5 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు నెలకు ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.మార్కెట్‌లో రూ.40 విలువైన బియ్యాన్ని ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందించడం పేదల సంక్షేమానికి గొప్పసూచిక అని పేర్కొన్నారు. రైతులు పండిం చిన సన్న వడ్లకు ప్రతి క్వింటాల్‌కు అదనంగా రూ. 500 బోనస్ అందించడం జరుగుతుందని, వడ్లను ప్రాసెస్ చేసిన అనంతరం అట్టి సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రక కార్యక్రమం అని అన్నారు. 40 ఏళ్లుగా దొడ్డు బియ్యాన్ని గత ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నప్పటికీ, పేదవారికి కూడా సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా, రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి, బియ్యంగా మార్పిడి చేసి, రేషన్ షాపుల ద్వారా పూర్తిగా ఉచితంగా సన్న బి య్యాన్ని పంపిణీ చేస్తున్నందున, లబ్ధిదారులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. త్వరలో ప్రజలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నమూనా గృహ పరిశీలన..

అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహాల నిర్మాణపు పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల కోసం ఉపయోగిస్తున్న సామగ్రి పనుల నాణ్యత, నిర్మాణ విధానాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నందున, ఈ నమూనా గృహాన్ని ప్రజలు ప్రత్యక్షంగా పరిశీలించి,

తక్కువ ఖర్చుతో సొంత ఇళ్లు నిర్మించేందుకు ప్రేరణ పొందేలా చేయాలని పేర్కొన్నారు. ఈ మోడల్ గృహం ద్వారా ప్రజ లకు నిర్మాణ విధానం స్పష్టంగా అర్థమవుతుందని, ప్రభు త్వం నిర్దేశించిన విధంగా రూ.5 లక్షల వ్యయంతో ఇళ్లను నిర్మించేందుకు వారు సులభంగా ప్రణాళిక రూపొం దించుకోగలరని తెలిపారు. పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశిం చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి, డీసీఎస్ఓ స్వామి కుమార్, ఎంపీడీఓ సుజాత, రేషన్ డీలర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌సీయూ భూముల వేలం ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులు , సీపీఐ(ఎం) నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాయకులు విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచా గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకు సంబం ధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగిం చాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవవైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో అణచివేస్తుందని విమర్శించారు. యూని వర్సిటీకి సంబంధించిన భూములపై ప్రభుత్వం అడు గుపెట్టి అర్హత లేదని అన్నారు. భవిష్యత్‌లో విశ్వవిద్యా లయాలను పరిశోధన కేంద్రాలుగా మార్చి అభివృద్ధి చేయడం మానేసి యూనివర్సిటీలలోకి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 400 ఎకరాల భూమిని హెచ్‌సీయూకు అప్పగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన సీపీఐ(ఎం) నాయక'త్వాన్ని విడుదల చేసి విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను కలుపుకొని దీర్ఘకాల ఆందోళనలకు సిద్ధమ వుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యు లు ఉప్పేర్ నరసింహ , నాయకులు రంగన్న,నరేష్ ,కళ్యాణ్, రామకృష్ణ, వీరేష్ , వెంకటేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మండలంలోని నల్లదేవుని గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, పురోగతిని అదనపు కలెక్టర్ నర్సింగరావు బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నిర్మాణపు పనుల న్నింటినీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ నాణ్యతపై రాజీపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశి ంచారు.చేపడుతున్న పనులపై సంబంధిత అధికారులకు తగు సలహాలు, సూ చనలు చేశారు. అనంతరం లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, నిర్మా ణంలో ఉన్న గృహాలకు సంబంధించి వారి సమస్యలు, సూచనలు తెలుసు కు న్నారు. బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయిన పనులకు అవసరమైన లక్ష రూపా యలను వెంటనే అందజే సేందుకు నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ ఉమాదేవి, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జనజాతరను జయప్రదం చేయండి : కేవీపీఎస్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

జనజాతరను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రెప్ప కోరారు. జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రజలందరూ పూలే, అంబేద్కర్ జయంతుల సందర్భంగా నిర్వహించే జన జాతరకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా సీపీఐ(ఎం) కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే కుల నిర్మూలనకై దేశంలో విద్యా భివృద్ధి జరగాలని హంటర్ కమిషన్ సంప్రదించి విద్య కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అనేక విద్య సంస్థలు ఏర్పాటు చేసి వివాహం చేసుకొని సావిత్రిబాయి పూలేకు విద్య భాష నేర్పించి మొదటి మహిళా టీచర్లు తయారు చేసిన ఘనత జ్యోతిరావు పూలేది అని, అదేవిధంగా జ్యోతిరావు పూలే ఆశయాలను పుచ్చుకొని అంబేద్కర్ ఆయన జీవితాన్ని ఆధా రంగా చేసుకుని సమాజంలో మనుషులందరినీ ఒకే విధంగా ప్రేమించాలని కుల నిర్మూలనతో ఎన్నో పోరాటాలు చేశాడు విద్య కోసం దేవాలయాల ప్రవేశం కోసం నీటి కోసం అణగారిన కులాలను ఐక్యం చేసి కుల నిర్మూలనకై ఎన్నో పోరాటాలు చేపట్టిన మహనీయుడు అంబేద్కర్ అని, ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ కుల వ్యతిరేక పోరాట సంఘం మహ నీయుల మాసంగా అందరూ గుర్తించాలని అన్నారు. మనదేశంలో కులవివక్షత , అంటరానితనం పోవాలని అహర్నిశలు ఎన్నో ఉద్యమాలు చేసే రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. జ్యోతిరావు పూలేని తన గురువుగా ప్రకటించుకున్న మహనీయుడు అంబేద్కర్ , మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా నిర్వహించనున్న జనజాతరను జిల్లా ప్రజలందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మమ్మ, లక్ష్మన్న, హుస్సేన్, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పూలే జయంతిని జయప్రదం చేయండి

- బీఎస్పీ నాయకులు
- కరపత్రాలను విడుదల

నవతెలంగాణ - ధరూర్



జోగులాంబ గద్వాల ధరూర్ మహత్మ జ్యోతిరావు పూలే జయ ంతి వేడుకలను విజ యవంతం చేయాలని బహు జన్ సమాజ్ పార్టీ ధరూర్ మం డల నాయకులు దేవన్న అన్నారు. మహత్మ జ్యోతి బాపూ లే జ యంతి వేడుకలను పురస్కరించుకొని ధరూర్ మండలంలోని ఉప్పేర్ గ్రామం లో దేవన్న ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశంలో విద్యాభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో హంటర్ కమిషన్ సంప్ర దించి విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహాపురుషుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని, బడుగు, బలహీన వర్గాల ప్రజల కొరకు విద్యను నేర్పించాల్సిన అవసరం ఉందని భావించి.. చిన్నత నంలోనే సావిత్రిబాయి పూలేని వివాహమాడి ఉపాధ్యా యురాలిగా తయారు చేసిన ఘనత కేవలం పూలేకి దక్కు తుంద న్నారు. మహా త్మ జ్యోతిబాపూలే దంపతులు విద్య వ్యాప్తికై అహర్నిశలు కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. అలాంటి త్యాగమూర్తులను స్మరించు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్క రిపై ఉందని అన్నారు.వచ్చే నెల 11వ తేదీన నిర్వహి ంచనున్న మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకల్లో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయమూర్తి, ఫేమస్ రంగన్న, ఊశన్న, నరసింహ, పరిష రాముడు, హను మంతు, పరశురాముడు పాల్గొన్నారు.

ఆర్మీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/ స్టోర్ కీపర్ టెక్నికల్), అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ వివిధ కేటగిరీలకు ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి డాక్టర్ యం.ప్రియాంక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/ స్టోర్ కీపర్ టెక్నికల్)కు 10వ తరగతి , అగ్నివీర్ ట్రేడ్స్ కు 8వ తరగతి పాస్ అయిన వారు అర్హులని తెలిపారు. www.joinindianarmy.nic. వెబ్సైట్ ద్వారా ఈ నెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వీటితో పాటు ఐటీఐ, డిప్లమా, ఎన్ ఎస్ సీ అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని, కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 13 భాషలలో ఆన్లైన్లో ఉంటుందని తెలిపారు. మెరిట్ ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఆన్‌లైన్ తరువాత 2025 జూన్ నెలలో సంబంధిత సైట్ నుంచి అడ్మిట్ కార్డు పొందవచ్చునని అప్డేట్స్ కొరకు వెబ్సైట్ , వారి ఈమెయిల్ ఐడీని పరిశీలించుకోవాలని పేర్కొన్నారు. సలహాలు, సూచనలకు సికింద్రాబాద్ లోని రిక్రూటింగ్ కార్యాలయం ఫోన్ నెంబర్ 040- 27740205 సంప్రదించాలని సూచించారు.

అర్హులందరికీ నాణ్యమైన సన్నబియ్యం

- కలెక్టర్ బీ.ఎం సంతోష్ , ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన సన్నరకం బియ్యాన్ని అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని 35, 26 వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించి, లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహార భద్ర తను మెరుగుపరిచేందుకు, ఉగాది పండుగ కానుకగా నాణ్య మైన సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసే ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రారం భించిందన్నారు. ప్రజలు దొడ్డుబియ్యం తినలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన సన్న బియ్యాన్ని జిల్లాలోని అర్హులైన కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా అందిస్తోందని అన్నారు. జిల్లాలోని మొత్తం 335 రేషన్ షాపుల ద్వారా 1,62,000కి పైగా రేషన్ కార్డుదారులకు, మొత్తం 5,50,000 మందికి పైగా లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం అందజేయ బడుతుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు ఒక్కొ క్కరికీ 6 కిలోల చొప్పున ఈ సన్న బియ్యం పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో కిలోకు రూ.40 విలువైన అధిక నాణ్యత గల సన్నబియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ బియ్యాన్ని కుటుంబ అవస రాలకు మాత్రమే వినియోగించుకోవాలని, బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు చేయరాదని తెలిపారు. రైతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యానికి మద్దతు ధరతో పాటు ప్రతి క్వింటాల్‌కు రూ. రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు. ఈ విధంగా రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసిన సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎంతటి కష్టమైనా వారి ఆకలి తీర్చాలని ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల ఆకలిని తీర్చాలని సంకల్పించి రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదలకు బియ్యం పంపిణీ కొనసాగిస్తూ వచ్చిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి బియ్యంగా మార్చిడి చేసి రేషన్ షాపుల ద్వారా పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. మార్కెట్‌లో కిలో రూ.40 విలువైన సన్న బియ్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం ప్రభుత్వ సంక ల్ప బలానికి నిదర్శనమని అన్నారు.

త్వరలోనే ప్రజ లం దరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారా యణ, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, డీసీఎస్ఓ స్వామి కుమార్, రేషన్ డీలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ధరూర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ధరూర్ మండల సీపీఐ(ఎం) నాయకులు దేవదాసు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు.. బుధవారం ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తా లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా అత్యు న్నత ప్రమాణాలను కలిగి భవిష్యత్ తరానికి అత్యున్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని శాస్త్రవేత్తలను అందిస్తున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు . విశ్వ విద్యాల యాల్లో నూతన కోర్సులను ప్రవేశపెట్టి పరిశోధ నలకు అధిక నిధులను వెచ్చించడం మానేసి విశ్వవి ద్యాలయ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. తమ భూముల పరిర క్షణకు పోరాడుతున్న విద్యార్థుల పట్ల పోలీసులు కర్కషంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యా ర్థులు చేస్తున్న పోరా టాలకు అండగా హెచ్‌సీయూని ముట్టడించిన సీపీఐ(ఎం) నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని విమర్శిం చారు. విద్యా ర్థులు,నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని భూములను విశ్వ విద్యాల యానికి



అప్పగించే వరకు విద్యార్థుల పక్షాన పోరా డతా మన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయ కులు మేకల నరసింహులు, ప్రవీణ్, మోష, గోవిం దు, వినయ్,ఆంజనేయులు, నరసింహ పాల్గొన్నారు.

నవతెలంగాణ - అలంపూర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్‌సీ యూ పరిధిలోని 400 ఎకరాల భూముల వేలంను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు, జీకే ఈదన్న డిమాండ్ చేశారు. బుధవారం అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహం ఎదుట హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూ ములను వేలంను ఆపాలని, విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులపై పోలీసులు పాశవీకంగా దౌర్జన్యం చేయుటను, అరెస్టులు చేయుటను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని, అరెస్టు చేసిన విద్యార్థులను బేశరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, నిలువ నీడ లేని పేదలు ప్రభుత్వ భూ ములలో గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలను తగుల పెట్టి, గుడిసెలు వేసుకున్న పేదలపై నిర్బం ధాన్ని ప్రయోగిస్తుందని, ప్రభుత్వమే రియల్‌ఎస్టేట్ వ్యాపారానికి ఓడిగడితే ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడ ఉంటుందని విమర్శించారు. తక్షణమే హెచ్ సి యు భూముల వేలాని ఆపాలని, అక్రమంగా అరె స్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయా లని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ద్వారా ఎస్‌ఎఫ్ఐ నాయ కుడు నవీన్, మరికొందరు విద్యార్థులకు బలమైన గాయాలయ్యాయని అన్నారు. యూనివర్సిటీ భూ ముల అంశంపై అఖిలపక్ష సమావేశం నిర్వహి ంచాలని, యూనివర్సిటీ విద్యార్థి అధ్యాపక సంఘా లతో చర్చ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) నాయకులు నరసింహ, బంగారు రఫీ, ఆశన్న, గోపాల్, నరసింహ పాల్గొన్నారు.



పాపన్న పోరాటపటిమను ఆదర్శంగా తీసుకోవాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బడుగు, బలహీన వర్గాలు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వ లన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపిం చిన మొట్టమొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో అణచి వేత, వివ క్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహా యో ధుడని అన్నారు. బడుగులను ఏకం చేసి భూ స్వా ములు, మొగల్‌లు శిస్తుల రూపంలో పన్నుల వసూ ల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమ ంలో ప్రజ లకు అండగా నిలిచి పోరాటం చేశారని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిణి సరోజ, వివిధ శాఖల అధికారులు, సంఘంసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాపన్న పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి..

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిని కొనసాగించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల నియోజకవర్గం కెటి దొడ్డి మండల కేంద్రంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ వర్ధంతి మండల గౌడ సంఘం నాయకులు యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పోరాటా స్ఫూర్తిని కొనియాడారు, జిల్లాలో ఉన్నటువంటి గౌడ సంఘం నాయకులు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు పచ్చర్ల శ్రీధర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ ఛైర్మన్ బోయ వెంక ట్రాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్ , మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు ఉరుకుందు, చంద్రశేఖర్, నవీన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, గోపి, శేఖర్, కాసీం, శేఖర్ రెడ్డి, టీచర్ గోవిందు, పవన్ రెడ్డి, నాసిర్, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలసిన రాజవంశీయులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కొన్ని రోజుల నుంచి రగులుతున్న కొత్తబావి (జానకమ్మ బావి) గురించి రాజ వంశీయులు కిష్టారెడ్డి బంగ్లా వంశస్థులు సుహాసిని రెడ్డి, విక్రమాసింహ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డిలు కలెక్టర్ బీ ఎం సంతోష్‌ను కలసి బావుల చరిత్ర నేపథ్యంపై వివరించారు. గద్వాల చరిత్రను ఇక్కడ కట్టడాలను ఆధారంగా తీసుకోని సినిమాలు తీసి దేశచరిత్రలో అరుంధతి కోట అంటే "గద్వాల" గద్వాల అంటే "అరుంధతి"గా ప్రతి వ్యక్తికి తెలిసిందన్నారు. అలాంటి నేపథ్యం ఉన్న గద్వాల శిల్పసంపద నేడు కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసుకొంటూ చరిత్ర ఆనవాళ్ళు లేకుండా చేసే వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రజా సంఘాలు, అఖిలపక్షం నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా నాయకులు ఆంజనేయులు, నర్సింహా, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

నవతెలంగాణ - గట్టు



మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవ సాయ అధికారి హనుమంత్ రెడ్డి బుధ వారం మాచర్ల మన గ్రోమో ర్ సెంటర్‌ను, బలిగేరా ఆగ్రో రైతు సేవ కేంద్రంలో సందర్శించారు. అంతే కాకుండా మిట్టదొడ్డి స్టేజ్లో ఉన్నటువంటి విగ్నేశ్వర మిట్టదొడ్డి గ్రామంలో ఉన్న పార్వతి పరమేశ్వర షాపుల యజమానులకు మీ దగ్గర ఉన్న ప్రతి దానికి ఆధారాలు పెట్టుకొని వ్యాపారం చేసుకోవాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎరువులను ఈ పాస్ మెషిన్ లో రైతుల ఆధార్ నెంబర్ ద్వారా విక్రయించాలని సూచించారు.

రాజకీయంగా చైతన్యం కావాలి

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్

జోగులాంబ గద్వాల :



రాజకీయ చైతన్యంలో భాగస్వాములు కావాలని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. బుధవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలోముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో రాజకీయ చైతన్యం లో భాగస్వాములు అవుతూనే ప్రజా సమస్యలపై ప్రశ్నించాలని, అలాంటి సమస్యల పరిష్కారం కోసం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వ ర్యంలో ప్రతి గ్రామ ంలో పోటీ చేయడానికి నాయకులు సిద్ధంగా ఉండాలని, దీనిపై త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్ర మంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు వెంకట్రాములు, రంగస్వామి, ధరూ ర్, గట్టు , మల్దకల్ మం డలాల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, బలరాం నాయుడు, బీ. విష్ణు, మండల ఉపాధ్యక్షులు మునెప్ప , ఆంజనేయులు, నజుముల్లా, సమితి నాయకులు విజయ్, గోపాల్, కృష్ణ, శాంతిరాజ్, వీరేష్, గజేంద్ర, శివన్న, లక్ష్మన్న, భూపతి నాయుడు, స్వామి, సామియేల్, జమ్మన్న, రాము పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - గట్టు



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద ఎంపీడీవో చెన్నయ్య ఎంపీఓ రవి ఏఈఈ కృష్ణ చైతన్య చలివేంద్రాన్ని బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంపీ డీవో మాట్లాడుతూ గట్టు మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి వారి సొంత పనుల మీద బ్యాంకు పనులు గాని ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయానికి ఇతర వ్యక్తిగత అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వస్తున్నా ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకో వా లని సూచించారు.ఎండాకాలం ప్రజలకు దాహం తీర్చడానికి ఈ చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోని పంచాయతీ కార్యదర్శి మునినాయక్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'పది' పరీక్షలు

నవతెలంగాణ - గట్టు



మండలం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మూగిశాయి . మండ'లంలోని మూడు పరీక్ష కేంద్రాలలో 498 మంది విద్యార్థులకు 495 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ వీ. నల్లారెడ్డి తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
గురువారం | ఏప్రిల్ 3.2025 | www.navatelangana.com

ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ - తాడూరు

ఏప్రిల్ 9న జరిగే నాగర్కర్నూల్ పట్టణంలో తెలంగాణ బిల్డింగు, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం, నాగర్ కర్నూల్ జిల్లా 2వ మహసభలను విజయవంతం చేయండి మారేడు శివశంకర్ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలో ఏప్రిల్ 9న, పట్టణంలో ఈ సభలు నిర్వహిస్తున్నట్లు అందులో తాడూరు మండల పరిధిలోని భలన్ పల్లి, గ్రామ భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మారేడు శివశంకర్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భారతదేశంలో నిర్మాణరంగం చాలా కీలకమైనది, ఆ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేయుచున్నారు, నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిస్తున్నాం, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ జిల్లా కన్వీనర్ చిన్నపాగ శ్రీనివాసులు, భవన నిర్మాణ జిల్లా నాయకులు దాంగట్లవెంకటస్వామి, గుల్ల,రవి, కొండన్న గౌడు, గొర్ల సత్యం, బాలయ్య కార్మికులు పాల్గొన్నారు

రేవంత్ రెడ్డి సోదరుని కలిసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు..

నవతెలంగాణ - వెల్దండ

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు , కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డిని నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ బుధవారం హైదరాబాద్ ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్యవైశ్యుల, కల్వకుర్తి నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి



పెద్దకొత్తపల్లి : మొగలాయిల సామ్రాజ్యాన్ని గడగడ లాడించి, బహుజనులందరినీ ఏకం చేసి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన చక్రవర్తి సర్దార్ పాపన్న గౌడ్ అని మండల కౌండన్య గౌడ సంఘం అధ్యక్షుడు ఉదయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కౌడంన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగరాయుల దురాచారాలను సంచ లేక బహుజనుల పట్ల చూపుతున్న వి వ్వచకు వ్యతిరేకంగా బహుజనులందరినీ ఏకతాటిపైకి తెచ్చి బహుజన సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొగలాయిల సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేసిన తొలి చక్రవర్తి సర్దార్ పాపన్న గౌడ్ అని ఆయన అన్నారు. బహుజనులకు జరుగుతున్న అన్యాయాన్ని వెదిరించాలంటే సర్దార్ పాపన్న స్ఫూర్తిగా తీసుకొని సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షుడు ఉదయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భరత్ గౌడ్,ఉపాధ్యక్షుడు కవీందర్ గౌడ్,సీనియర్ నాయకులు ప్రసాద్ గౌడ్,సాయికుమార్ గౌడ్,సత్యం గౌడ్,సురేందర్ గౌడ్,రవి గౌడ్,ధర్మేందర్ గౌడ్,శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

తిమ్మాజిపేట : 17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న గౌడ్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు సాగాది వేణు గోపాలగౌడ్ మండల గౌడ్ సంఘం అధ్యక్షులు నాగరాజు గౌడ్ నాయకులు చంద్రమౌళి గౌడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మురళీగౌడ్ శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసగౌడ్ తిరుపతి గౌడ్ సందీప్ గౌడ్ రంజిత్ గౌడ్ రాములుగౌడ్ రఘుపతి గౌడ్, శివ గౌడ్ మహేష్ గౌడ్,పాల్గొన్నారు.

భీమ్ దీక్ష సభ ని విజయవంతం చేయండి

-స్వేరోస్ జిల్లా కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్

నవతెలంగాణ - తెలకపల్లి

ఈనెల 13న జరగబోయే భీమ్ దీక్ష ముగింపు సభ ను విజయవంతం చేయాలని నాగర్ కర్నూలు జిల్లా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. బుధవారం జిల్లా స్వేరోస్ నాయకుల ఆధ్వర్యంలో బహిరంగ సభ గోడపత్రికలను మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మార్చి 15 నుంచి జ్ఞానమే శరణ్యం అనే నినాదంతో ప్రారంభమైన భీమ్ దీక్ష,ఈనెల ఏప్రిల్ 13న తలకొండపల్లిలో భారీ బహిరంగ సభ ద్వారా ముగించబోతుందని అన్నారు. అక్షరం,ఆరోగ్యం, ఆర్థికం,ఆత్మగౌరవం అనే నాలుగు నినాదాలు పై జరుగుతున్న భీమ్ దీక్ష ముగింపు సభకు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర సోషల్ మీడియా కమాండర్ సంపత్ కుమార్, తెలకపల్లి మండల అధ్యక్షులు శివ, స్వేరోస్ నాయకులు సురేష్, లింగమయ్య,మల్లేష్, నెల్లికుదురు కాశన్న, తాళ్లపల్లి భాస్కర్,లక్ష్మణ్,నవీన్, తరుణ్ పాల్గొన్నారు.

రాజకీయం అంటే అధికారం కాదు

- ఉద్యమాల గడ్డ.. పాలమూరు అడ్డా
- సురవరం ప్రతాప్‌రెడ్డి, మహేంద్రనాథ్, రాజా రామేశ్వరరావుల
- వంటివారిని కన్న నేలతల్లి
- సెక్యులరిజంను మనం కాపాడుకోవాలి : తెలంగాణ మైనార్టీ కార్పోరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కోత్వాల్



సమాజంలో నేడు రాజకీయాలు వ్యాపారంగా మారాయి. అధికారం కోసం పాకులాడుతున్నారు. సేవ పేరుతో వచ్చి కోట్లను సంపాదిస్తున్నారు. దురదృష్టావశత్తు రాజకీయాలు అధికారం కోసం అనుకుంటున్నారు. ఉపాధి రంగం అనుకొని యువత వస్తున్నారు. ఇది ఆరోగ్యదాయకమైన పరిణామం కాదు. సురవరం ప్రతాప్‌రెడ్డి, మహేంద్రనాథ్ వంటి మహానుబావులు ఈ గడ్డమీద నిలిచి మనకు ఆదర్శప్రాయంగా నిలిచారు. మనం ఈదేశంలో నెలకొన్న సెక్యులరిజంను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలంగాణ మైనార్టీ కార్పోరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కోత్వాల్ అన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసిన సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ :మహబూబ్‌నగర్ గడ్డమీద గత ఉద్యమాల వల్ల జరిగిన ప్రయోజనం ఏమిటి ?

కోత్వాల్ : మహబూబ్‌నగర్ అంటేనే ఉద్యమాల గడ్డ అనే పేరున్నది. నక్సల్‌బరీ ఉద్యమం మొదలుకొని తెలంగాణ సాయుధపోరాటం దాక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటం చరిత్రకెక్కింది పాలమూరు. గతంలో గ్రామాలల్లో భూస్వాముల ఆగడాలు అధికంగా ఉండేవి. వారి దౌర్జన్యాలు, ఆఘాయిత్యాలు నిత్యకృత్యంగా ఉండేవి. వీటిని తెలంగాణ సాయుధపోరాటం కట్టడి చేసింది. నక్సల్స్ ఉద్యమం జిల్లాలో అన్యాయాలు,అక్రమాలు, దోపిడీలపై ఉక్కుపాదం మోపింది. కూలీల రేట్ల కోసం కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాల ఫలితంగా కూలీల రేట్లను పెంచారు. వీరు చేసిన భూపోరాటాల ఫలితంగా వేలాది ఎకరాల సాగు భూములను పేదలకు పంచారు కూడా.

నవతులంగాణ : మీరు రాజకీయాలకు ఎలా ఆకర్శితుడైయ్యారు ?

కోత్వాల్ :నేను చిన్ననాటి నుండే వామపక్ష రాజకీయాలకు అకర్శితుడైయ్యాను. ఈ ప్రాంతంలో భూస్వాములపై నక్సల్స్ చేస్తున్న పోరాటాలకు కమ్యూనిస్టులు చేస్తున్న భూపోరాటాలను చూసి ఇటు వైపు ఆకర్శితుడైయ్యాను. మొదట ఎడీఎస్‌యూ చేరాను. విద్యార్థి దశలోనే విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై పోరాటాలు చేశాను. సామాజిక స్పృహ కల్గిన వాడిగా నేను పీడిఎస్‌యులో ఉంటూ ఎస్‌ఎఫ్ఐ, ఏఎస్‌ఎఫ్ఐలతో కలిసి ఉద్యమాలు చేసేవాడిని. అనంతరం కాంగ్రెస్ అనుబంద విద్యార్థి సంఘం అయిన ఎన్‌ఎస్‌యుఐలో చేరి ఉద్యమాలను మరింత పటిష్టం చేశాను.

నవతెలంగాణ : మీరు కాంగ్రెస్‌లో ఏ పదవులు పోందారు?

కోత్వాల్ : మతతత్వ విధానాలతో పాటు నేడు జిల్లాలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడానికి ఒక రాజకీయ వేదిక కావాలని అనుకొని వామపక్షం నుంచి కాంగ్రెస్‌లో చేరాను. మొదట యువజన కాంగెస్ నాయకుడిగా ఆతర్వాత జిల్లా కాంగ్రెస్ కమిటి స్పోర్ట్స్ కమిటీ సభ్యుడిగా పనిచేశాను. 1992లో సహకార ఎన్నికల్లో నేను పాన్‌గల్ నుంచి పీఏసీఎస్ అద్యక్షుడిగా ఎన్నికయ్యాను.డీసీఎంఎస్ చైర్మెన్‌గా ఎల్లారెడ్డిపై గెలిచాను. దీంతోనే నాకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చింది. రైతుల పక్షాన మాట్లాడే అవకాశం లభించింది. నాకు అప్పటి నుండే రాజకీయాలలో ఆసక్తి పెరిగింది.1994లో అమరచింత నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాను. 19980లో ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసి పేదలకు న్యాయ సహాయం అందించాను.లింగాల మండలం పద్మన్నపల్లి వెంకట్‌రెడ్డి భూస్వామి ఆగడాలను అరికట్టగలిగాను. పౌరహక్కుల నాయకులు, ప్రజాసంఘాల వారు కేసుల్లో ఇరుక్కుంటే వారికి న్యాయ సహాయం అందజేశాను. 2005లో మహబూబ్‌నగర్ మున్సిపాల్టీ ఎన్నికల్లో చైర్మెన్‌గా అవకాశం కల్పించారు.

నవతెలంగాణ : మున్సిపల్ చైర్మెన్‌గా మీరు చేసిన అభివృద్ధి ఏమిటి ?

కోత్వాల్ : అప్పట్లో నీటి కొరత బలంగా ఉండేది. డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసి అసౌకర్యాలను తీర్చాను. జైపాల్‌రెడ్డి వైఎస్ సహకారంతో 76 కోట్లతో కోయిల్‌సాగర్ నీటిని తాగునీటిని పట్టణానికి మళ్లీంచాను. రూ. 36 కోట్లతో పట్టణ మౌళీక సౌకర్యాలు ఏర్పాటు చేశాను. సర్వే చేసి టీడీ గుట్టలో పేదరికను నిర్మూలించేందుకే కృషి చేశాను. అలాగే ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు కమిటీ హాల్స్ ఏర్పాటు చేశాను. 2009లో ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి తిరిగి వాపస్ తీసుకున్నారు. 2012 నుంచి డీసీసీ అధ్యక్షునిగా పనిచేశాను. 2023 నుంచి కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పనిచేస్తున్నాను. ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో గెలుపుకోసం ఇంచార్జీగా పనిచేశాను. మళ్లీ 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాను. 2018లో ఒప్పందం వల్ల నాకు టికెట్ రాలేదు.

నవతెలంగాణ : మైనార్టీ కార్పోరేషన్ బలోపేతం కోసం మీరు ఎటువంటి కృషి చేస్తున్నారు ?

కోత్వాల్ :మైనార్టీ కార్పోరేషన్ నిద్రావస్థలో ఉన్న సమయంలో నేను ఈ బాద్యతలు తీసుకున్నాను.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళు ..ఈ రంగాన్ని పట్టించుకోదు.అరకొర నిధులున్నా.. పార్టీ కార్యకర్తలకు పంచిపెట్టారు. మైనార్టీ



వర్గాలకు న ం చా ర జాతీ మైనార్టీల ఆర్థిక బలోపేతం కృషి చేసే అవకాశముంది.వీరికి రాజీవ్ యువవికాసంలోనూ అవకాశం కల్పించ బోతున్నాం. నైపుణ్యం పెంపుదల కోసం వీరికి శిక్షణ ఏర్పాటు చేస్తాం. సంచార జాతీ ముస్లింలకు రూ. 5 కోట్లు ఇవ్వబోతున్నాం. రాష్ట్రంలో 40 వేల కుట్టు మిషన్‌లను పంచబోతున్నాం. రూ. 850కోట్లతో మైనార్టీలకు ఉపాది అవకాశాలు కల్పించబోతున్నాం. 90శాతం80 శాతం, 70 శాతం సబ్సిడీలతో రుణాలను అందజేస్తాం.లక్ష నుంచి మూడు లక్షల వరకు ఇచ్చి ఆర్థిక సహాయం అందజేస్తాం.జూన్2న 43వేల మందికి ఆర్థిక సహాయం అందించబోతున్నాం.కార్పోరేషన్ ద్వారా 300కోట్లతో వివిధ చిన్న వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించబోతున్నాం.



నవతెలంగాణ : ఇప్పటి రాజకీయాలపై మీ అభిప్రాయం ఏమిటి ?

కోత్వాల్: నేటి యువత, కొంత మంది ఆర్థికంగా ఉన్నవారు రాజకీయాలను వ్యాపారంగా మార్చుతున్నారు. డబ్బులు ఉంటేయే పదవైనా పొందవచ్చని రాజకీయాలలోకి వస్తున్నారు. నీతిమాలిన రాజకీయాలు చేయడం సరికాదు.

నవతెలంగాణ : మోడీ పాలన పట్ల మీ అభిప్రాయం ఏమిటి?

కోత్వాల్ :మోడీ పాలన రాక్షస పాలనను తలపిస్తోంది. ఇక్కడ సెక్యులరిజం మంట కలుస్తోంది. విద్యతో పాటు ప్రతి రంగంలో కషాయమనే కాలుష్యంను చేస్తున్నారు. ముస్లీం, మైనార్టీల పట్ల విషం చిమ్ముతున్నారు.ముస్లీంలను ద్వితియ శ్రేణి పౌరులుగా పరిగణలోకి తీసుకొని వీరిపై వివక్ష కొనసాగి స్తున్నారు.అందుకే బీజేపీని ఒంటరి చేసి లౌకిక ప్రజాస్వామ్య వామపక్ష భావజాలాన్ని పెంపొందింప చేయాలని మనుస్ఫూర్తిగా కొరుకుంటున్నాం.